# విజన్ 2050

హైదరాబాద్ అభివృద్ధి పరంగా గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూనే.. మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేసమయంలో గత ప్రభుత్వాలు సృష్టించిన సమస్యలనూ పరిష్కరిస్తూ, భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. నగర అభివృద్ధిపై తమ ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని, మేధావులమని తమకు తాము భావించబోమని, అభివృద్ధి విషయంలో అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలతో ముందుకుసాగుతామని పేర్కొన్నారు. తమకు తాము మేధావులుగా వ్యవహరిస్తే అది మేడిగడ్డ చందంగా మారుతుందని గత ప్రభుత్వ నేతల తీరును ఎద్దేవా చేశారు. నగరంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, హైదరాబాద్ అభివృద్ధికి క్రెడాయ్, అధికారులు ఇచ్చే సూచలను తీసుకుంటామని చెప్పారు. నగరంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా మెట్రోను విస్తరిస్తున్నామని చెప్పారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఒవైసీ ఆస్పత్రి, చాంద్రాయణగుట్ట మీదుగా ఎయిర్‌పోర్ట్ వరకు.. మియాపూర్ నుంచి రామచంద్రాపురం వరకు.. రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు మెట్రోను విస్తరిస్తామని పేర్కొన్నారు. పారదర్శకంగా పాలన అందించే అధికారులకు గుర్తింపు ఉంటుందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అందరికంటే ముందుండేది అగ్నిమాపక సిబ్బందేనని, ప్రజల రక్షణ కోసం వారు ప్రాణాలకు తెగించి పోరాడుతారని కొనియాడారు. పోలీస్ శాఖ సిబ్బందికి మాదిరిగానే ఇన్సూరెన్స్‌తోపాటు అన్ని సౌకర్యాలను ఫైర్ విభాగానికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

ఫార్మా సిటీ కాదు ఫార్మా విలేజ్‌లు

ఫార్మా సిటీపై కొంతమంది విష ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి 25 వేల ఎకరాల్లో ఫార్మా సిటీ నిర్మించడం వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు. ఫార్మా సిటీలో ఒక కాలుష్య పరిశ్రమ వచ్చినా మొత్తం కలుషితం అవుతుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా చిన్న చిన్న క్లస్టర్‌లలో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఫలితంగా




పారదర్శకతతోపాటు కాలుష్యం చేయకుండా అయా సంస్థలపై బాధ్యత ఉంటుందన్నారు. ఆయా ఫార్మా విలేజీల్లో విద్య, వైద్యం, రవాణా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలోని 25 వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

## రైతులకు అన్యాయం చేయొద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 18: బీఆర్ఎస్‌పై కక్షతో రైతులకు వచ్చే నీళ్ల విషయంలో అన్యాయం చేయొద్దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే రైతులు నీళ్లు, కరెంటు కోసం ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు.ఆదివారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం కింద ఉన్న రిజర్వాయర్లు, టన్నెళ్లను వాడుకునే అవకాశం ఉన్నదని స్పష్టంచేశారు.
మేడిగడ్డ బరాజ్‌లో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వ తొమ్మిదిన్నరేండ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతున్నదని చెప్పారు. కాళేశ్వరంపై అత్యున్నతస్థాయిలో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. గత ప్రభుత్వంపై బురదజల్లేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో హరీశ్‌రావు జవాబులకు కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి తట్టుకోలేకపోయారని తెలిపారు. సభా సంప్రదాయాలకు భిన్నంగా ఇరిగేషన్ చర్చకు ఇతర శాఖల మంత్రులు స్పందించడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు.
కాంగ్రెస్ నేతలను ఏమైనా అంటే బీజేపీ నేతలకు రోషం పొడుచుకొస్తున్నదని, రాష్ట్రంలో ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ హామీల కోసం బీజేపీ పోరాడుతుంటే, తెలంగాణలో మాత్రం బీజేపీ నేతలు కాంగ్రెస్‌కు వంతపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ 72 రోజుల పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప కొత్తగా ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హామీలకు కావాల్సినన్ని నిధులు బడ్జెట్‌లో కేటాయించలేదని మండిపడ్డారు.

మంత్రులు సోయితో మాట్లాడాలి
వనపర్తి రాజులు కట్టిన సరళాసాగర్ ప్రాజెక్టును నిజాం నవాబులు కట్టారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒడిశా నుంచి కూనవరం మీదగా గోదావరిలో కలిసే శబరి నదికి, కాళేశ్వరానికి సంబంధమేమిటని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టి శబరికి అన్యాయం చేశారనడంతో అర్థం లేదని ఎద్దేవా చేశారు. మంత్రులు సోయితో మాట్లాడాలని సూచించారు. వరి ధాన్యానికి రూ.500 బోనస్ విషయంలో మాటతప్పితే విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. సమావేశంలో శాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత మేడిపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.
రైతు భరోసా ఇస్తరా? ఇవ్వరా?
ప్రస్తుతం రాష్ట్రంలో మూడెకరాలకు మించి రైతుబంధు ఇవ్వలేదని నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుభరోసా అమలు చేస్తారా? చేయరా? ఎకరాకు రూ.15 వేల హామీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల సరఫరా విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆలేరు మెడికల్ కళాశాలను కొడంగల్‌కు తరలించడం మంచి పద్ధతికాదని, చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు.

## స్పెషల్ డ్రైవ్.

సూచించారు. ఈ బృందాలతో పలు కేసులలో పెండింగ్ వారెంట్లను క్లియర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్రవాప్తంగా పెండింగ్ కేసుల విచారణ, వారెంట్ల క్లియర్ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డీజీపీ ఇన ఆదేశాలలో పేర్కొన్నారు. అదేవిధంగా పోలీసు స్టేషన్‌లలో దీర్ఘకాలంగా వివాదాస్పదంగా ఉన్న కేసులపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల పురోగతి కోసం ఆయా కేసులను తిరిగి మొదటి నుంచి దర్యాప్తు చేపట్టాలని సూచించారు. అలాగే చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునేలా ఇరు వర్గాలకు నచ్చచెప్పాలని, ఇందులో ఒక వర్గం అంగీకరించని పక్షంలో ఆయా కేసులను వదిలేయాలన తెలిపారు.

పాత కేసులపై సమీక్ష :

రాష్ట్రంలో పెండింగ్ కేసులపై 33 జిల్లాల ఎస్‌పిలు ప్రతీవారం సమీక్ష నిర్వహించాలని, పాత కేసులు, వారెంట్లపై ఇక ప్రతీవారం నివేదిక సమర్పించాలని డీజీపీ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఠాణాలలో పేరుకుపోయిన కేసులు, వారెంట్ల విషయంలో అలసత్వం వహించే పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలపై చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్లకు, జిల్లా ఎస్‌పిలకు ఆదేశాలిచ్చారు.

అదేవిధంగా ఎన్నికల సమయంలో, గ్రామాలలో ఆధిపత్యం పోరు కారణంగా నమోదైన కేసులో తీవ్రతను గుర్తించి వాటిని వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లతోనూ కొన్ని కేసులు నమోదు అవుతున్న కేసులలో ఆధారాలు లేని పక్షంలో వాటిని న్యాయనిపుణుల సలహా మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.

పేరుకుపోతున్న కేసులు :

రాష్ట్రంలో సంవత్సరానికి సగటు-న లక్షన్నర కేసులు నమోదవుతుండగా వాటిలో 5శాతం మేరకు పెండింగ్ కేసులుగా మారుతున్నాయని, కేవలం ఎస్‌హెచ్‌ఓల నిర్లక్ష్యం కారణంగా పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతోందని ఎస్‌బి వర్గాలు పేర్కొంటున్నాయి. ఈక్రమంలో సైబర్‌క్రైం,సిఐడి, సిసిఎస్‌లలోనూ పెండింగ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా సైబర్ నేరాలలో నిందితులను పట్టుకోవడం కష్టతరంగా మారుతోందని, నిందితులు వివిధ రాష్ట్రాల, దేశాలలో ఉండటమే ఇందుకు కారణమని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో సైబర్ క్రైం స్టేషన్‌లలో వేలాది కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ఆయా కేసు పరిష్కారానికి స్పెషల్ డ్రైవర్ నిర్వహించాలని ఆదేశాలిచ్చారు.

పెండింగ్ కేసుల మేళా :

గతంలో ప్రతీ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల మేళా నిర్వహించేవారని, తాజాగా ఈ తరహా మేళాలు రాష్ట్ర వాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిర్వహించాలని పోలీసు బాసులు ఆదేశాలిచ్చారు. గత 24 సంవత్సరాలుగా రాష్ట్ర పోలీసు శాఖలో పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు ప్రతీ ఏటా పోలీసులు విడుదల చేసే నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈక్రమంలో 2023 వరకు రాష్ట్రంలో పెండింగ్ కేసుల సంఖ్య దాదాపు 50 వేలకు చేరుకున్నట్లు సమాచారం. స్వల్ప, తీవ్రతర కేసులకు సంబంధించి ఏలాంటి ఆధారాలు లభించని పక్షంలో ఆ తరహా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఈ తరహా కేసులను గుర్తించి వెంటనే ఆ కేసుల రిపోర్టును న్యాయస్థానం ముందుంచాలని ఆదేశాలిచ్చారు. కాగా హైదరాబాద్ నగరంలో ఎస్‌ఓటీ, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఛేదించిన కేసులను ఆయా పోలీస్ స్టేషన్‌లలో పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎస్‌ఓటి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్న కేసులలో ఛార్జిషీట్ వేయడం, మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకోవాడంలో ఆయా పరిధిలోని పోలీస్టేషన్‌ల సిబ్బంది అలసత్వం చూపిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ఈ తరహా కేసులు సైతం పెండింగ్ కేసుల జాబితాలో చేరుతున్నట్లు అధికారులు గుర్తించారు.
ఇకపై ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓలు పనిచేసిన కాలంలో పెండింగ్ కేసుల సంఖ్య అధికంగా ఉంటే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసు ఉన్నతాధికారులు సమాలోచనలు సాగిస్తున్నారు. అలాగే పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి జీరో పెండింగ్ కేసులుగా రిపోర్టులు అందితే ఆయా పోలీసు అధికారులకు రివార్డులు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వెరసి కొత్త కేసులతో పాటు పాత కేసుల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలని పోలీసు బాసులు సూచిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రతీ వారంలో ప్రతీ పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్ కేసుల మేళా నిర్వహించాలని ఆదేశాలలో పేర్కొన్నారు.

## గెలుపు గుర్రాలపై సర్వే

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 ( అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు అభ్యర్థుల ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికల్లోనూ మరింత బలాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హస్తం పార్టీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకాన్ని పాటిస్తూ గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో టీపీసీసీ తరఫున ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు బృందం ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా విస్తృత సర్వేలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఇంటెలిజెన్స్ ద్వారానూ సమాచార సేకరణ జరుగుతోంది. మరోవైపు పార్టీ అధిష్ఠానమూ.. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆధ్వర్యంలో ప్రైవేటు ఏజెన్సీలతో సర్వేలు చేయిస్తోంది. అయితే ఈ సర్వేల్లో కేవలం టికెట్ కోసం పోటీ పడుతున్న ఆశావహుల్లో ఎవరు మెరుగైన అభ్యర్థి అన్న అంశానికే పరిమితం కాకుండా.. వివిధ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థిత్వానికి వచ్చిన దరఖాస్తులపై ప్రదేశ్ ఎన్నికల కమిటీ అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ.. వాటిని షార్ట్ లిస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ వారంలో స్క్రీనింగ్ కమిటీ మరోమారు భేటీ కానున్నట్లు చెబుతున్నారు. సునీల్ కనుగోలు బృందాలు, డీకే శివకుమార్ ఆధ్వర్యంలోని ప్రయివేటు ఏజెన్సీలు నిర్వహించిన సర్వే నివేదికలు, ఇంటెలిజెన్స్ నివేదికలను క్రోడీకరించి.. అభ్యర్థుల ఎంపికపైన కసరత్తు చేపట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సర్వేలు నిర్వహిస్తున్న సునీల్ కనుగోలు బృందాలు.. ఒక్కో నియోజకవర్గానికి 200 మంది చొప్పున.. లోక్‌సభ నియోజక వర్గంలో 14 వందల నుంచి 15 వందల మంది అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెబుతున్నారు.

అయితే ఈ బృందాలు వివిధ కోణాల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపైన ప్రజల్లో నెలకొన్న అభిప్రాయంతో పాటుగా.. ఆయా నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల బలాబలాలు ఎలా ఉన్నాయన్నదీ ఆరా తీస్తున్నాయి. ఇప్పటి వరకు కనుగోలు బృందాలు సేకరించిన అభిప్రాయాల ప్రకారం రేవంత్ ప్రభుత్వ రెండు నెలల పాలన తీరు పట్ల మెజారిటీ ప్రజలు సంతృప్తినే వ్యక్తం చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదిరే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో.. ఆ రెండు పార్టీలూ కలిస్తే అది కాంగ్రెస్ గెలుపు అవకాశాలపై ఏ మేరకు ప్రభావం చూపుతుందన్న అభిప్రాయాన్నీ ఈ బృందాలు సేకరిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు కలిస్తే.. కాంగ్రెస్ తరఫున ఎవరు మెరుగైన అభ్యర్థి అవుతారనీ ఆరా తీస్తున్నట్లు చెబుతున్నారు. కేవలం కాంగ్రెస్ ఆశావహులే కాకుండా.. కాంగ్రెస్ యేతర పార్టీల్లోని నాయకులకు ప్రజల్లో ఉన్న సానుకూలతపైనా సర్వేలో భాగంగా సమాచారం సేకరిస్తున్నట్లు చెబుతున్నారు. కేవలం సునీల్ కనుగోలు బృందాల సర్వేలపైనే ఆధారపడకుండా.. వివిధ కోణాల్లో డీకే శివకుమార్ ఆధ్వర్యంలోని సర్వే బృందాలు, ఇంటెలిజెన్స్‌తోనూ సమాచార సేకరణ జరుగుతోంది. ఈ సర్వేల నివేదికల ఆధారంగా కాంగ్రెసలో చేరికలూ ఉండొచ్చునని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో కనీసంగా 14 ఎంపీ సీట్లను కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. విజయావకాశాలు ఉన్న నేతలనే అభ్యర్థులుగా ఎంపిక చేయాలన్న పట్టుదలతో ఉంది.

## వెల్ఫేర్ స్కూళ్లలో ఏం జరుగుతోంది..?

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 ( అక్షరం న్యూస్):**

సూర్యాపేట మండ లం ఇమాంపేట ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఎమ్మెల్యే కవిత అన్నారు. 'తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఏం జరుగుతోంది..? విద్యార్థులు ఎందుకు ఇలా వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు..? పూర్తి స్థాయి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లేకపోవడంతో ఇలాంటి అనేక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేకపోతుంది. తక్షణ మే పూర్తిస్థాయి సంక్షేమ శాఖ మంత్రిని నియమించడంతో పాటు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలి' అని కవిత కోరారు.



## మనమ్మాయిల మరో చరిత్ర

గ్రూప్ దశలో చైనా గోడ బద్దలు.. క్వార్టర్స్‌లో హాంకాంగ్ చిత్తు.. సెమీస్‌లో పటిష్ఠ జపాన్‌కు ఝలక్.. ఫైనల్లో జెయింట్‌కిల్లర్ థాయ్‌లాండ్‌కు షాక్.. ఇదీ ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మనమ్మాయిల అద్భుత ప్రదర్శన గురించి క్లుప్తంగా. ప్రతి దశలోనూ ఎన్నోరెట్లు మెరుగైన ప్రత్యర్థి ఎదురైనా.. మన అమ్మాయిలు విజయమే లక్ష్యంగా ముందుకెళ్లారు. సీనియర్లు సింధు, అశ్వినితో సమన్వయం చేసుకుంటూ యువ కెరటాలు అన్‌మోల్, అస్మిత, గాయత్రి, ట్రీసా జాలీ అసమాన ఆటతీరుతో విజృంభించారు. కాంస్యం దక్కినా చాలన్న దశను దాటుకొని ఏకంగా స్వర్ణంతో సరికొత్త చరిత్ర సృష్టించారు. ఫైనల్ చేరిన మొదటి ప్రయత్నంలోనే చాంపియన్‌షిప్‌ను దక్కించుకొని 'ఆసియా' రారాణులుగా నీరాజనాలందుకున్నారు.
షా ఆలమ్ (మలేసియా): ఆసియా
టీమ్ చాంపియన్‌షిప్ చరిత్రలో ఇప్పటిదాకా కనీసం సెమీఫైనల్ కూడా చేరలేకపోయిన భారత అమ్మాయిల జట్టు ఈసారి అమోఘమైన ప్రదర్శనతో ఏకంగా టైటిల్ కొల్లగొట్టారు. ఆదివారం అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు సారథ్యంలోని భారత బృందం 3-2తో రెండుసార్లు కాంస్య పతక విజేత థాయ్‌లాండ్ జట్టుపై విజయభేరి మోగించి తొలిసారి దేశానికి మొదటిసారి పసిడి పతకాన్ని అందించారు. జపాన్‌తో పోరులో సంచలన ఆటతీరుతో అలరించి జట్టును ఫైనల్‌కు చేర్చిన 17 ఏళ్ల అన్‌మోల్ కర్బ్ ఫైనల్లోనూ భారత్ విజయంలో కీలకపాత్ర పోషించింది. బ్యాడ్మింటన్‌లో రెండేళ్ల క్రితం ప్రతిష్ఠాత్మక థామ్‌సకప్ నెగ్గిన భారత్‌కు ఆ తర్వాత ఇదే అతిపెద్ద గెలుపు కావడం విశేషం. ఇక 2016, 2020లో పురుషుల జట్టు కాంస్య పతకాలు నెగ్గడమే ఆసియా టీమ్ బ్యాడ్మింటన్‌లో ఇప్పటిదాకా భారత జట్ల అత్యుత్తమ ప్రదర్శన. తాజాగా సింధు బృందం ఆ రికార్డును అధిగమించి బంగారు పతకాన్ని అందుకోవడం చరిత్రాత్మకం.
సెమీస్ తరహాలోనే ఫైనల్ పోరు కూడా హోరాహోరీగా సాగింది. ప్రత్యర్థి థాయ్‌లాండ్ నుంచి గట్టిపోటీ ఎదురైనా ఒత్తిడిని అధిగమించి మన షట్లర్లు ఫలితాన్ని రాబట్టారు. జపాన్‌తో సెమీఫైనల్లో సింగిల్స్ పోరులో అనూహ్యంగా ఓటమిపాలైన సింధు ఈసారి మాత్రం ఎక్కడా తడబడలేదు. తొలి సింగిల్స్ బరిలో దిగిన సింధు 21-12, 21-12తో ప్రపంచ 17వ ర్యాంకర్ సుపనిద కాటేతాంగ్‌ను వరుసగేముల్లో ఓడించి భారత్‌కు శుభారంభాన్నిచ్చింది. ఆ తర్వాత తొలి డబుల్స్‌లో పోటీపడ్డ పుల్లెల గాయత్రీ గోపీచంద్-ట్రీసా జాలీ మూడుగేముల పాటు పోరాడి పైచేయి సాధించింది. ప్రపంచ 23వ ర్యాంకరైన గాయత్రి జంట 21-16, 18-21, 21-16తో 10వ ర్యాంక్ ద్వయం జాంగ్‌కోల్ఫాన్ కితితరకుల్-రవిందా ప్రజోంగ్జాయ్‌పై గెలిచి 2-0 ఆధిక్యాన్ని అందించింది. అయితే, సెమీస్ పోరులో ప్రపంచ మాజీ విజేత నొజొమి ఒకుహరాకు షాకిచ్చి సంచలనం సృష్టించిన అస్మిత చాలిహా ఈసారి ఆస్థాయి ప్రదర్శన చేయలేకపోయింది. రెండో సింగిల్స్‌లో అస్మిత 11-21, 14-21తో 18వ ర్యాంకర్ బుసానన్ ఓంగ్బారున్‌గాపాన్ చేతిలో ఓటమిపాలైంది. ఇక, ఏమాత్రం అనుభవం లేని భారత యువ జంట శ్రుతి మిశ్రా-ప్రియ రెండో డబుల్స్ మ్యాచ్‌లో 11-21, 9-21తో 13వ ర్యాంకర్ జోడీ బెన్యాపా అమ్‌సార్డ్-నున్‌తాకర్న్ అమ్‌సార్డ్‌కు తలొగ్గింది. దీంతో ఇరుజట్లు 2-2తో సమంగా నిలిచాయి. సెమీస్ తరహాలోనే మరోసారి తీవ్ర ఒత్తిడి మధ్య నిర్ణాయక మూడో సింగిల్స్‌లో తలపడ్డ అన్‌మోల్ అమోఘమైన పోరాటాన్ని ప్రదర్శించింది. తనపై ఉన్న అంచనాలను నిలబెడుతూ అన్‌మోల్ 21-14, 21-9తో ప్రపంచ 45వ ర్యాంకర్ పోర్న్‌పిచా చోకేవాంగ్‌ను వరుసగేముల్లో చిత్తుచేసి భారత్‌కు 3-2తో చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టింది.

## కోడ్‌కు ముందే రాష్ట్రానికి మరోసారి మోడీ!

ఒకవేళ అలా అవ్వకుంటే.. వచ్చే నెల మొదటి వారంలో కోడ్ అమలయ్యే అవకాశం ఉంది. ఈనేపథ్యంలోనే కోడ్‌కు ముందే.. వీలైనంత త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్లాన్ చేస్తోంది. రథయాత్రల ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోడీ రావాలని రాష్ట్ర నాయకత్వం హైకమాండ్‌కు రిక్వెస్ట్ పెట్టింది. అయితే దానికి సంబంధించి అధికారికంగా ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. రథయాత్రలు సైతం మార్చి 1వ తేదీతో పూర్తవుతాయి. అన్ని యాత్రలను హైదరాబాద్‌లోనే ముగించేలా పార్టీ ప్లాన్ చేస్తోంది.

ఈక్రమంలోనే మోడీ షెడ్యూల్‌ను సరిచూసుకొని మార్చి 4వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం కసరత్తు చేస్తోంది. ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన ఖరారైతే ఆదిలాబాద్, ములుగు, సికింద్రాబాద్ పరిధిలో ఆయన విజిట్ చేసే అవకాశముందని సమాచారం. ఈ పర్యటనలో ములుగులో గిరిజన యూనివర్సిటీ, ట్రిపుల్ ఆర్ పనుల శంకుస్థాపన, ఎస్సీ రిజర్వేషన్‌పైనా మోడీతో కీలక ప్రకటనను చేపించే అవకాశమున్నట్లు సమాచారం. సభను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే అవకాశముందని తెలుస్తోంది.

ఈ సారి పార్లమెంట్ ఎన్నికలు బీజేపీకి కీలకం కావడంతో పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లలో గెలుపే లక్ష్యంగా బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. అందుకుగాను పదేళ్ల తమ పాలనలో ఇప్పటి వరకు తెలంగాణకు ఏమిచ్చామనే వివరాలను ప్రజల ముందు ఉంచాలని భావిస్తోంది. గత ప్రభుత్వాలు రాష్ట్రానికి ఏమిచ్చాయి%ోా% తాము వచ్చిన తర్వాత ఏమిచ్చామో%ోా% పథకాల వారీగా ఎన్ని నిధులు కేటాయించామనే అంశంపై ప్రజలకు స్పష్టత ఇవ్వనున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ అంశంపై కమిటీని ఏర్పాటు చేస్తామని గతంలో మోడీ తెలిపారు.

కాగా, ఈసారి దానిపైనా స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-ల పైనా ఆయన స్పందించే అవకాశముంది. తెలంగాణలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల అంశాన్ని సైతం మోడీ ప్రస్తావించే అవకాశముంది. మోడీ పర్యటనలో భాగంగా చర్లపల్లి టర్మినల్‌ను విజిట్ చేసి ప్రారంభించే అవకాశాలుంటాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మోడీ పర్యటన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ బీజేపీకి ఎంత మేరకు బూస్ట్ అవుతుందనేది చూడాల్సి ఉంది

## రాష్ట్రంలో మరో 62 మంది డీఎస్పీల బదిలీ..

హైదరాబాద్ : తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 62 మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పలువురు ఏసీపీలను బదిలీ చేసింది. డీజీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీ లందరికీ పోస్టింగ్ ఇచ్చారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 300 పై చిలుకు డీఎస్పీలను బదిలీ చేసింది. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

## గురుకుల విద్యార్థిని సూసైడ్?

సూర్యాపేటలో జిల్లాలో మరో గురుకుల విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. హోం సిక్ లీవుల్లో ఇంటికి వెళ్లిన పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మోతె మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్-జ్యోతి దంపతుల కుమార్తె అస్మిత.. ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదవుతోంది.అయితే, ఈ నెల 10న అదే గురుకుల స్కూల్‌లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదవుతున్న విద్యార్థిని వైష్ణవి అనుమానాస్పద స్థితిలో మరణించింది. ఈ నేపథ్యంలో పాఠశాలలో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ఉండటానికి నాలుగు రోజులపాటు హోం సిక్ సెలవులు ఇచ్చారు. దీంతో అస్మిక తన ఇంటికి వచ్చింది. కాగా, రోజువారీ లానే అస్మిక తల్లి జ్యోతి శనివారం ఉదయం కూలి పనికి వెళ్లింది. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని కనిపింది. అదే రోజు ఆమె స్కూల్‌కు తిరిగి వెళ్లాల్సి ఉన్నది. దీంతో అస్మిక మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# హనుమంతు కృష్ణయ్య సేవలు మరువలేని : ఎమ్మెల్యే కూనంనేని.

**ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్:/**

ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో హనుమంతు కృష్ణయ్య 19వ వర్ధంతి ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే సాంబశివరావు కృష్ణయ్య స్తూపానికి పూలమాలతో నివాళులర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతు కృష్ణయ్య ధన్యజీవి అని ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి విశేష కృషి చేశారని. హనుమంతు కృష్ణయ్య చనిపోయి ఇన్ని సంవత్సరాలు అయినా ఈ ప్రాంత ప్రజలు ఆయన చూపిన మార్గంలో నడవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు కమ్యూనిస్టులకు పదవులతో సంబంధం లేదు ప్రజా సమస్యలే పరిష్కారంగా పనిచేస్తారని అన్నారు. అధికార దాహంతో అధికారంలో ఎవరు ఉన్నా ఆ పార్టీలోకి పోయే వ్యక్తులు కమ్యూనిస్టులు కాదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కమ్యూనిస్టు పార్టీ అజేయంగా నిలిపిన గ్రామ సిపిఐ కార్యకర్తలను సాంబశివరావు అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీని గెలిపించడం ద్వారానే హనుమంతు కృష్ణయ్యకు ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేదవాడి అండగా ఉంటుందని అన్నారు. సిపిఐ పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కృష్ణయ్య సేవలు మరువలేని అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ శంకరయ్య మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ హనుమంతు రాము మాజీ సర్పంచ్ హనుమంతు విజయ

ఈ కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకట రామ నరసయ్య ఆవిష్కరించారు. సిపిఐ నాయకులు వేములపల్లి రాధాకృష్ణ కాళంగి మోహన్ రావు బత్తిని



సీతారాములు కొనకండ్ల శ్రీనివాసరావు నువ్వుల మోహన్ రావు పల్లె నరసింహారావు యువజన నాయకులు దేవరపల్లి వెంకట కృష్ణ షాహిన్ మహిళా సమైక్య నాయకురాలు అనంతల శారద తదితరులు పాల్గొన్నారు. మొట్టమొదటిసారిగా కామంచికల్ విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు సభ్యులు కూనంనేని సాంబశివరావుకి గ్రామ సిపిఐ నాయకులు కొనకండ్ల శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు.

# వేడుకగా మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక.

**భారీగా తరలొచ్చి లోహిత్ రెడ్డి- భవాని దంపతులను దీవించిన ప్రజానీకం.**

**అతిథులను ఆకట్టుకున్న పీఎస్ఆర్ ప్యాలెస్ సెట్టింగ్**

**హాజరైన మంత్రులు భట్టి కోమటి రెడ్డి తుమ్మల ఎమ్మెల్యేలు ఇతర ప్రముఖులు**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ :/**

ఐదెకరాల్లో పీఎస్ఆర్ ప్యాలెస్ సెట్టింగ్ ఇరవై ఐదు ఎకరాల్లో నోరూరించే వెజ్ నాన్ వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు మరో నలభై ఎకరాల్లో వాహనాల పార్కింగ్ మొత్తంగా 70 ఎకరాల్లో జరిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలొచ్చి లోహిత్ రెడ్డి భవాని దంపతులను దీవించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - మాధురి దంపతులు ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి- శ్రీలక్ష్మి దంపతులు వేడుకకు విచ్చేసిన వారినిఅతిథి మర్యాదలతో ఆహ్వానించారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు కోమటి రెడ్డి వెంకట రెడ్డి ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు మట్టా రాగమయి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వివిధ వ్యాపార వాణిజ్య రంగ ప్రముఖులు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను దీవించారు.

ఆకట్టుకున్న పీఎస్ఆర్ ప్యాలెస్ సెట్టింగ్

వధూవరులు ఆసీనులయ్యే వేదికను ఐదు ఎకరాల్లో సువిశాలంగా మలిచారు. పీఎస్ఆర్ ప్యాలెస్ పేరుతో రాజభవనం ఆకృతిలో భారీ సెట్టింగ్ వేశారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా, ఆధ్యాత్మిక గోపుర నమూనాలో తీర్చిదిద్దిన ఈ భారీ సెట్టింగ్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ భవనానికి ఇరువైపులా కొండల మీది నుంచి జలపాతం జాలువారేలా సహజసిద్ధంగా ఉండేలా మలచడం విశేషం. వీటితో పాటు ప్రత్యేక స్టాళ్లు, పచ్చని పూదోటలు, ఫౌంటెన్లు ఇలా అనేకం ఈ విశాల ప్రాంగణంలో ఆహ్లాదాన్ని పంచాయి.

ఆహా ఏమిరుచి..



వేడుకకు విచ్చేసిన అతిథులకు మొత్తంగా 12 స్టాళ్లను ఏర్పాటు చేసి విందు భోజనం పెట్టారు. పది స్టాల్లు నాన్ వెజ్, ఒక స్టాల్ వెజ్ మరో స్టాల్ వీఐపీ ల కోసం ఏర్పాటు చేశారు. చికెన్ బిర్యానీ మటన్ బిర్యానీ, రొయ్యల వేపుడు తందూరి చికెన్, మటన్ కర్రీ, గోంగూర బోటీ యాట తలకాయ కూర రుమాలీ రోటీ ఇలా పలు రకాల నోరూరించే వంటకాలు విచ్చేసిన వారికి వడ్డించారు. భోజనం తర్వాత నాలుగు రకాల ఐస్ క్రీములు సీతాఫల్ జ్యూస్ డబుల్ కా మీఠా స్వీట్ ఖిల్లీ ఏర్పాటు చేసి అందరికీ పసందైన భోజనాన్ని అందించారు.

ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లు

వేడుకగా వేలాదిగా ప్రజానీకం తరలివస్తారని ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్లుగా ఏర్పాట్లును చేశారు. పార్కింగు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లును చేశారు. ఏసీపీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో సీఐలు ఎస్ఐలు ఏఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లును పర్యవేక్షించారు. ప్రథమ చికిత్స కేంద్రం ఫైర్ సర్వీస్ ఇలా భద్రత పరమైన అన్ని జాగ్రత్తలను తీసుకోని వేడుకలను సజావుగా నిర్వహించారు.

## భీష్మచారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి18(అక్షరం న్యూస్ )**

భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ మరియు జీవన్ దాన్ ఆధ్వర్యంలో అవయవ, శరీర ,నేత్ర దానాలపై అవగాహన సదస్సు నిర్వహించి మెడికోల అపోహలు తొలగించారు ఈ కార్యక్రమానికి.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళోజి శరీర దాన స్ఫూర్తితో ఈ సంస్థ ప్రారంభం చేసి ఇప్పటివరకు 1000 పైగా నేత్రదానాలు,100 పైగా శరీరదానాలు, 90 పైగా అవయవ దానం చేసి మానవ మనుగడకు తోడ్పడినామని తెలిపారు.ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్ర,శరీర దానాలపై ప్రజలను చైతన్యపరిచి నేత్రదానాలకు తోడు పడ్డారని .జీవన్ దాన్ హైదరాబాద్ సీనియర్ ట్రాన్స్ ప్లాంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ భానుచంద్ర, మాట్లాడుతూ అవయవ దానంపై తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్న తీరును అవయవ దాన ఆవశ్యకతను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. . వీఆర్వో మహిపాల్ జీవన్ దాన్ ద్వారా అవయవ దానం చేసిన వారు,లబ్ది పొందిన వారి వివరాలు తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు దేవుడే ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ సదాశయ సేవలను, జీవన్ దాన్ కృషిని ప్రశంసించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశంతో పాటు అన్ని విభాగాల ప్రొఫెసర్స్ ,130 మంది మెడికోలు పాల్గొన్నారు.సదాశయఫౌండేషన్ ప్రచురించిన జీవప్రదాతలు సంచికను ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ మిగతా హెడ్స్ కు అందజేయడం జరిగింది. భూపాలపల్లిలోని సోదర స్వచ్ఛంద సంస్థలైన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జె. సి.డాక్టర్ రాజు అరుముళ్ల ,,శ్రీమతి రజని హెచ్ఎండిఏ వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

## అగ్రహంపాడు సమ్మక్క-సారలమ్మ జాతర పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**హనుమకొండ జిల్లా/ ఆత్మకూరు మండలం/అక్షరం న్యూస్ :**

ఆత్మకూరు మండలం లోని ఆగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా ఆగ్రంహపాడు జాతరకు వస్తున్న భక్తులకు ఇబ్బంది కలగకుండా రైతు సొంత ఖర్చులతో బావి ఓడలు పోయడాన్ని ఆదివారం పరిశీలించి వారిని అభినందించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. అనంతరం ఆగ్రహం పాడు జాతర నీటి సదుపాయం కోసం అగ్రంహపాడు, అక్కంపేట గ్రామాలల్లో ఆరు కొత్త బోర్లను ప్రారంభించడం జరిగింది. అనంతరం జాతర సమీపంలో నిర్మాణంలో ఉన్న మరుదొడ్లను ఇతర పనులను దగ్గరుండి పరిశీలించారు..ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జడ్పీటీసీ,సర్పంచ్లు,మండల కమిటీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## ఘనంగా ఎల్లమ్మతల్లికి బోనాలు





**మెదక్ /బ్యూరో /చిలిపిచేడ్/ ఫిబ్రవరి /18 (అక్షరం న్యూస్):**

చిలిపిచేడ్ మండలంలోని శీలంపల్లి గ్రామంలో గౌడ సంఘం మరియు గ్రామస్తులుఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లికి వైభవంగా గ్రామస్థులంతా కలిసి బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో గ్రామ ప్రజలంతా కలిసి గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు శివసత్తుల ఆటపాటలతో రంగ రంగ వైభవంగాసమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.దానిలో భాగంగానే ఆదివారం నాడు గ్రామంలోని ఆడపడుచులంతా ప్రతి ఇంటి నుండి అమ్మవారికి బోనమెత్తి ఒడి బియ్యం పోసి తల్లికి మొక్కులు చెల్లించు కున్నారు.ఆలయంలో అమ్మవారి విగ్రహనికి అభిషేకం నిర్వహించారు.భక్తులతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించి మనసారా దీవించమని వేడుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు కూసుమంచిలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి.



తెలంగాణ వ్యాప్తంగా నియోజక వర్గస్థాయిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ ఈ నెల 19న సోమవారం కూసుమంచి లో జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కూసుమంచి లోని బంజారా భవన్ ఖాళీ స్థలంలో జరిగే ఈ వేడుకకు పాలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ. అనంద్ కుమార్.



**హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :**

ఆత్మకూరు మండలం నిరుకుల్లా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొనుగోటి రమణచారి ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన సెయింట్ పాల్స్ హై స్కూల్స్ అధినేత,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్. అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రమణచారి ఇద్దరి పిల్లలను చూస్తుంటే మనసు తరుక్కు పోతుంది అని వారు ఇకపై చదివే పై చదువులు కొరకు ఉచిత విధ్య అందిస్తాను అని ఈసందర్బంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల నాయకులు పొనుగోటి సత్యనారాయణ,నిరుకుల్లా గ్రామ అధ్యక్షులు కిన్నెరా చందు,వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు,ఉపాధ్యక్షులు దూరిశెట్టి రాంబాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు డి. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు...

## పొంగులేటి ఇంట్లో వివాహ రిసెప్షన్‌కు బయలుదేరిన కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అక్షరం న్యూస్:**

రాష్ట్ర రెవెన్యూ, మరియు ప్రచార శాఖ మంత్రివర్యులు, శ్రీ పొంగులేటి శీనన్న తమ్ముడు పొంగులేటి ప్రసాద రెడ్డి, లక్ష్మీ ల కుమారుడు లోహిత్ రెడ్డి, భవాని ల వివాహ రిసెప్షన్ సందర్భంగా ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి నుండి కల్లూరు (మండలం)నారాయణ పురానికి భారీ సంఖ్యలో బయలుదేరిన ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నా రు,ఈ కార్యక్రమంలో వచ్చిన అతిథుల కు ప్రశాంతమైన వాతావరణంలో భోజన సదుపాయం కల్పించడం జరిగింది, అలాగే ఫస్ట్ ఎయిడ్ సెంటర్, అతిథులకు కూర్చోవడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయడమైనది, భారీ స్థాయి లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో మంత్రులు, శాసనసభ్యు లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వధూవరులను ఆశీర్వదించడం జరిగింది .

# సడలింపు కొందరికే!



హైదరాబాద్, ఫిబ్రవరి 18 గ్రూప్-1 ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థులకు రేవంత్ సర్కారు అన్యాయం చేసింది. గరిష్ఠ వయోపరిమితిని రెండేండ్లకు పెంచినా అది కొందరికే పరిమితం చేసింది. డీఎస్పీ వంటి యూనిఫాం పోస్టులకు సడలింపు లేకపోవడంతో గతంలో గ్రూప్-1కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ పోస్టులకు దూరం కానున్నారు. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022 ఏప్రిల్ 26న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏండ్లుగా నోటిఫికేషన్లు లేకపోవడంతో అభ్యర్థుల వినతులను దృష్టిలో పెట్టుకొని యూనిఫామేతర పోస్టుల గరిష్ఠ వయసును గత కేసీఆర్ సర్కారు 44 ఏండ్లకు పెంచింది. ఇదివరకు 34 ఏండ్లు ఉండగా, ఏకంగా 10 ఏండ్లు సడలించింది. యూనిఫాం పోస్టులకూ మూడేండ్ల వయోపరిమితి సడలింపు ఇచ్చింది. ఫలితంగా గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. వివిధ కారణాలతో రెండుసార్లు గ్రూప్ -1 పరీక్ష రద్దయింది. కొత్తగా కొలువుదీరిన రేవంత్ సర్కారు ఇటీవలే రెండేండ్లు వయోపరిమితి సడలింపునిచ్చింది. యూనిఫామేతర పోస్టులకు మాత్రమే దీనిని పరిమితం చేసింది.

నష్టం జరుగుతుందిలా..

పోలీసుశాఖలో డీఎస్పీ పోస్టులు 91 ఉన్నాయి. ఎంపీడీవో పోస్టుల తర్వాత ఇవే ఎక్కువున్నాయి. ఈ పోస్టులకు వయోపరిమితి 21- 31 ఏండ్లుగా ఉంది. గతంలో గ్రూప్-1కు దరఖాస్తు చేసి ఈ రెండేండ్లలో 31 ఏండ్లు నిండిన వారు ఈ పోస్టులపై అవకాశం వదులుకోవాల్సిందే.

జైళ్లశాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ పోస్టులు 2 ఉన్నాయి. ఈ పోస్టులకు 18 -31 ఏండ్ల మధ్యవారు అర్హులు. వీటికి మినహాయింపు ఇవ్వలేదు.

ఎక్సైజ్‌శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు 26 ఉన్నాయి. ఈ పోస్టులకు 21 నుంచి 31 ఏండ్ల మధ్య వయస్కులు అర్హులు. గ్రూప్-1 నోటిఫికేషన్ తర్వాత 31 ఏండ్లు దాటిన వారు ఉద్యోగాలు దక్కించుకోవడం కష్టమే.

ఈ మూడు పోస్టులకు నోటిఫికేషన్‌లో ప్రకటించిన వయో పరిమితి నిబంధనల ప్రకారం 02-07-1991 తేదీ ముందు జన్మించినవారు అర్హులు కాదు. అంటే 1991జూలై నుంచి 1993 జూలై మధ్యలో పుట్టిన వారు తాజాగా ఈ మూడు పోస్టులకు పోటీ పడే అర్హతను కోల్పోతారు.

ఇక యూనిఫామేతర పోస్టులకు పోటీపడే వారిలో కొంత మందికి నష్టం జరగనున్నది. గ్రూప్ -1 నోటిఫికేషన్ 2022 ఏప్రిల్ 26న విడుదలైంది. రేవంత్ సర్కారు వయోపరిమితి సడలింపునిస్తూ ఈ నెల 8న జీవోను జారీచేసింది. అంటే ఆయా తేదీ నుంచే సడలింపు అమల్లోకి వస్తుంది. ఈ రెండు తేదీల మధ్యలో వయోపరిమితి నిండిన వారు గ్రూప్-1కు పోటీ పడే అవకాశం కోల్పోతారు.

ఎన్నికల కోడ్‌కు ముందే గ్రూప్-1 షెడ్యూల్ ప్రకటించాలి

రెండేండ్ల నుంచి అభ్యర్థులు వేచిచూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్‌కు ముందే గ్రూప్-1 పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేయాలి. అదనపు పోస్టుల సంఖ్యను 60కి పరిమితం చేయకుండా పెంచాలి. వయో పరిమితి సడలింపును గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి వర్తింపజేయాలి.నాన్ లోకల్ అభ్యర్థులు రాకుండా ఉండేందుకు గ్రూప్-1లో తెలుగును క్వాలిఫై పేపర్‌గా పెట్టాలి.

# అడవి బిడ్డలే.. అందరి తల్లులై!

## ఈ నెల 21-24 మేడారం జాతర

జీవ పరిణామ క్రమం కోతి నుంచి మనిషి దగ్గర ఆగిపోయిందని డార్విన్ సిద్ధాంతం. మనిషి దైవంగా మారడమే నిజమైన జీవ పరిణామ క్రమంగా సనాతన రుషులు అభివర్ణించారు. మానవుడిగా జన్మించి దైవత్వాన్ని పొందిన వారు ఎందరో పురాణాల్లో కనిపిస్తారు. చరిత్రలో వెదికితే.. సామాన్య మనుషులుగా పుట్టి దైవత్వాన్ని పొందిన సమ్మక్క, సారలమ్మ కథ కనిపిస్తుంది. వనసీమలో వెలసిన ఈ తల్లీకూతుళ్లు.. నమ్ముకున్న వారి కోసం నడుం బిగించారు. దురహంకారాన్ని దునుమాడారు. అయిన వారి కోసం అసువులు బాసి దేవతలయ్యారు. మేడారం జాతరకు వేల్పులుగా నిలిచారు. పసుపు, కుంకుమల రూపంలో నేటికీ అనుగ్రహిస్తున్నారు. బంగారంతో వచ్చి శరణు జొచ్చినవారికి బంగారు భవిష్యత్తును ప్రసాదిస్తున్నారు. జాతర వేళ ఈ వనదేవతల త్యాగాన్ని మరోసారి స్మరించుకుందాం..



నమ్ముకున్న వాళ్ల కోసం ప్రాణార్పణం చేసిన వారిని దేవతలుగా కొలిచే పండుగ మేడారం జాతర. గిరిజనులుగా పుట్టి, పెరిగి, వారి కోసమే పోరాడిన సమ్మక్క, సారలమ్మ ఆదివాసీలకు దేవతలు అయ్యారు. కాలక్రమంలో అందరికీ అమ్మలయ్యారు. మనుషులే దేవతలుగా మారిన వైనం జాతరకు కారణం. ఇక్కడ నమ్మకాలే పూజలు. ఆచారాలే ఆరాధనలు. దేవతలు గద్దెల పైకి రావడం ఓ ఉత్సవం. అమ్మలు వచ్చిన వేళ.. జాతరకు పూనకం పుడుతుంది. భక్తితో ఊగిపోతుంది. పారవశ్యంతో పొంగిపోతుంది. టన్నులకొద్దీ బంగారం (బెల్లం) మొక్కులు, రాసుల కొద్దీ కాసుల వర్షం. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేండ్ల పండుగకు ముస్తాబైంది. పక్షం రోజుల ముందు నుంచే.. భక్తుల కోలాహలం మొదలైంది. నాలుగు రోజులపాటూ జరిగే అసలు జాతర తెలంగాణ సంస్కృతికి సిసలైన నిర్వచనం చెబుతుంది.

జాతరలో భాగంగా మొదటి రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకువస్తారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం కొండాయి నుంచి గోవిందరాజును, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును అటవీమార్గం మీదుగా కాలినడకన మేడారం తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠిస్తారు. రెండో రోజు సాయంత్రం వడ్డెలు (పూజారులు) మేడారంలోని చిలుకలగుట్ట పైకి వెళ్లి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మకను తీసుకువచ్చి మేడారం గద్దెపై ప్రతిష్ఠిస్తారు. సమ్మక రాకతో మేడారం పులకించిపోతుంది. మూడోరోజు గద్దెలపై సమ్మక, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు ఉంటారు. ఇద్దరు అమ్మలున్న నాడు మేడారం భక్తులతో కిక్కిరిసిపోతుంది. నాలుగోరోజు సమ్మకను చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవిందరాజును కొండాయికి, పగిడిద్దరాజును పూనుగొండ్లకు కాలినడకన తీసుకెళ్తారు. దేవతలు వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది.

మేడారం జాతర గిరిజన సంప్రదాయం ప్రకారం జరుగుతుంది. సమ్మక, సారలమ్మలకు ఎలాంటి విగ్రహాలు ఉండవు. రెండు గద్దెలు ఉంటాయి. ఒకటి సమ్మక గద్దె, మరొకటి సారలమ్మ గద్దె. ప్రతి గద్దె



మధ్యలో ఉండే చెట్టు కాండాలే (కంకమొదళ్లు) వన దేవతలు. దేవతామూర్తులను తోడొని వచ్చే వడ్డెలు (పూజారులు)%ూ% తమ పైనుంచి దాటుకుంటూ వెళితే జన్మ సార్థకమవుతుందని భక్తుల నమ్మకం. సమ్మక కుమారుడి పేరుతో ఉన్న జంపన్న వాగులో స్నానం చేసిన తర్వాత గద్దెల దగ్గరికి పోయి అమ్మలను దర్శించుకుంటారు. చాలా మంది మగవాళ్లు అమ్మవారి రూపం(మహిళగా)లో మోహానికి పసుపు పూసుకుని పెద్దబొట్టు



పెట్టుకుని వచ్చి వన దేవతలను దర్శించుకుంటారు. కంకబియ్యం (ఒడిబియ్యం), ఎదురుకోళ్లు (దేవతను తీసుకు వచ్చేటప్పుడు ఎదురుగా కోళ్లను గాల్లోకి ఎగురవేయడం), లసిందేవమ్మ మొకు (గుర్రం ఆకారపు తొడుగును మొహానికి కట్టుకుని వచ్చి దాన్ని అమ్మవారికి సమర్పించడం) వంటి మొకులు ఇకడ ఉంటాయి.

సమ్మక-సారలమ్మలను దర్శించుకునే భక్తులు వనదేవతలకు మొక్కుగా వారి బరువుకు సమానంగా బంగారం (బెల్లం) సమర్పించుకుంటారు. మేడారం జాతరలో బెల్లమే ప్రసాదం. కోటి మంది వరకు వచ్చే జాతర ప్రాంతం దుమ్ముధూళితో నిండిపోతుంది. ఆరోగ్య సమస్యలు%ూ% ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు రాకుండా బెల్లం పనిచేస్తుంది. అందుకే ఇక్కడ బెల్లాన్ని ప్రసాదంగా పెట్టారని గిరిజనులు చెబుతుంటారు. మేడారం జాతర ఆదివాసీలదే. వీరంతా పేదలే కాబట్టి ఇక్కడ కానుకల మొక్కుల సంప్రదాయం లేదు. ఇది అచ్చమైన గిరిజన జాతర. మద్యం, మాంసం ఈ జాతరలో మమేకం. జాతరకు వచ్చే భక్తులకు శుద్ధి, నియమాలు ఉండవు. త్యాగాల తల్లులను కొలిచే మేడారం జాతరకు ప్రతి మహిళా రావచ్చు. అంటు, ముట్టు అనే పదాలు ఇకడ చెల్లవు.

# హస్తినలో తెలంగాణ బీజేపీ కీలక భేటీ..

## లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

న్యూఢిల్లీ,: లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థుల ఎంపికపై ఢిల్లీలోని భారత మండపంలో కీలక సమావేశం జరిగింది. ఇదే వేదికపై రెండ్రోజుల పాటు జరిగిన బీజేపీ నేషనల్ కౌన్సిల్ సమావేశాల అనంతరం తెలంగాణ బీజేపీ ముఖ్య నేతలు విడిగా సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి సునీల్ బన్సల్‌తో పాటు తెలంగాణ బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు.

రాష్ట్రంలోని మొత్తం 17 నియోజకవర్గాల్లో బీజేపీ ఒంటరిగా, ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా పోటీ చేసేందుకు సమయాత్తమవుతోంది. మజ్లిస్ పార్టీకి కంచుకోటలా ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సైతం చేజిక్కించుకునే వ్యూహాలతో కమలనాథులు ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా



గెలుపు గుర్రాలను ఎంపిక చేసి బరిలోకి దింపాలని జాతీయ నాయకత్వం భావిస్తోంది.

ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిటీలో ముఖ్యనేతలు తొలి దశలో అభ్యర్థులను వడపోసి ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం మూడు పేర్లను జాతీయ నాయకత్వానికి ప్రతిపాదించనున్నట్టు తెలిసింది. ఆ జాబితాపై బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశమై అభ్యర్థులను ఖరారు చేయనుంది. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల తేదీలను ప్రకటించడానికంటే ముందే తొలి జాబితాను విడుదల చేసేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. ఆ తొలి జాబితాలో తెలంగాణ నుంచి కనీసం 15 పేర్లు ఉంటాయని రాష్ట్ర నాయకత్వం చెబుతోంది. తద్వారా అభ్యర్థుల ప్రచారానికి వీలైనంత ఎక్కువ సమయం లభిస్తుందని అంచనా వేస్తోంది.

బీజేపీ నేషలన్ కౌన్సిల్ సమావేశాల అనంతరం వివిధ అనుబంధ సంఘాలతో సమావేశాలు జరిగాయి. ఓబీసీ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ మోర్చా, ఎస్టీ మోర్చా, మైనారిటీ మోర్చా, యువ మోర్చా, కిసాన్ మోర్చా వంటి అనుబంధ విభాగాల సమావేశాల అనంతరం జాతీయ పదాధికారులతో అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శులు, ఇంచార్జులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ భేటీలో ఎన్నికల వ్యూహాలు, వివిధ రాష్ట్రాల్లో పొత్తులు, ఎన్డీఏ కూటమి బలోపేతం ఆవశ్యకత గురించి సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. మొత్తంగా సార్వత్రిక ఎన్నికల కసరత్తులో భాగంగా తెలంగాణలో ఏ పార్టీతోనూ పొత్తులు లేవని రాష్ట్ర నాయకత్వం స్పష్టం చేస్తోంది.

# విద్యార్థులకు గుడ్ న్యూస్..

## మహాశివరాత్రికి మూడు రోజుల సెలవు



విద్యార్థులకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు గుడ్ న్యూస్ చెప్పాయి. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులు సెలవులను ప్రకటించాయి. మహాశివరాత్రి మార్చి8వ తేదీన వస్తోంది. అయితే మహాశివరాత్రిని ప్రతీ సంవత్సరం మూడు రోజులు జరుపుకుంటారు. అయితే ప్రభుత్వం ఉద్యోగులకు, విద్యార్థులకు మొదటి రోజు మాత్రమే శివరాత్రి సందర్భంగా హాలిడే ను ప్రకటిస్తాయి. కానీ ఈ సారి మూడు రోజులు వరుస సెలవులను ప్రకటించారు.

మార్చి 8 వ తేదీ ఒక్కరోజు సెలవు ప్రకటించినా.. ఆ రోజు శుక్రవారం కావడం.. మరుసటి రోజు సెకండ్ శనివారం, తర్వాత ఆదివారం కావడంతో వరుసగా మూడు రోజులు సెలువులు వచ్చాయి. ఈ మేరకు విద్యాశాఖ మూడు రోజులు సెలవులను మంజూరు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో వీటితో పాటు మార్చి నెలలో మరో రెండు రోజులు సెలవులు కూడా రానున్నాయి. మార్చి 25న హెూలీ, మార్చి 29న గుడ్ ఫ్రైడే సందర్భంగా సలవులను ప్రకటించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో సీఏఎఫ్ కమాండర్ దారుణ హత్య

## దండకారణ్యంలో మావోయిస్టుల ఘాతుకం



కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 18: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు ఓ కమాండర్ స్థాయి అధికారిని దారుణంగా హతమార్చారు. తెలిసిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) 4వ బెటాలియన్ కమాండర్ తిజౌరామ్ భూర్య ఆదివారం బీజాపూర్ జిల్లా కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధి అటవీప్రాంతంలోని సీఏఎఫ్ క్యాంప్‌నకు 200 మీటర్ల దూరంలో తన సిబ్బందితో కలిసి వంట చెరుకు సేకరిస్తున్నాడు. మావోయిస్టులు అప్పటికే సాయుధంగా వచ్చి కాపుగాసి కమాండర్ తిజౌరామ్ భూర్యను అపహరించారు. గొడ్డలితో దాడి చేసి హతమార్చి అక్కడి నుంచి ఉడాయించారు. జవాన్లు వెంటనే ఘటనా స్థలానికి వచ్చి రక్తపు మడుగులో ఉన్న భూర్యను విగత జీవిగా గుర్తించారు. భూర్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు.

కమాండర్ హత్యను సీరియస్‌గా తీసుకున్న అక్కడి పోలీస్ ఉన్నతాధికారులు ఘటనా జరిగిన స్థలానికి భారీగా భద్రతా దళాలను పంపించారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. హత్యకు గురైన కమాండర్ స్వగ్రామం నారాయణ్‌పూర్ జిల్లాలోని భానుప్రతాపపురం అని తెలుస్తున్నది. మరోవైపు ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ పిలుపు మేరకు తాజాగా మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ షరతులతో కూడిన చర్చలకు అంగీకరిస్తున్నట్లు లేఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి సందర్భంలో మావోయిస్టులు ఓ కమాండర్‌ను పొట్టన పెట్టుకోవడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో వేచిచూడాల్సిందే.

# గుండెపోటుతో కుప్పకూలిన ఆటోడ్రైవర్

కరీంనగర్ రూరల్: ఫిబ్రవరి 18: రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల మరణాలు ఆగడం లేదు. గిరాకీ లేక పూట గడవక గుండెపోటుతో మరణిస్తున్నారు. ఈ రెండు నెలల వ్యవధిలోనే పదుల సంఖ్యలో ఆటో డ్రైవర్లు ప్రాణాలు విడిచారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో ఓ ఆటో డ్రైవర్ గుండెపోటుతో కుప్పకూలాడు. కరీంనగర్ జిల్లా దుర్శేడ్‌కు చెందిన పూదరి రమేశ్‌గౌడ్ (40) పదహారేండ్లుగా ఆటో నడుపుతూ భార్యాబిడ్డలను, వృద్ధులైన తల్లిదండ్రులను పోషించుకుంటున్నాడు. కాంగ్రెస్ సర్కారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలో జనాలు ఎక్కడంలేదు. దీంతో నెలవారి కిస్తీలు కూడా చెల్లించడంలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఏడు గంటలకు ఛాతీలో నొప్పివస్తుందంటూ



ఇంట్లోనే కుప్పకూలాడు. కుటుంబసభ్యులు గమనించి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశాడు. ఇంటి పెద్దదిక్కు మృతితో తల్లిదండ్రులు లచ్చవ్వ, మల్లయ్య, భార్య స్వరూప, కొడుకులు అరుణ్, తరుణ్ భోరున విలపించారు. తమకు దిక్కెవరూ అంటూ కన్నీరుమున్నీరయ్యారు. రమేశ్‌గౌడ్ మరణానికి కాంగ్రెస్ సర్కారే బాధ్యత వహించాలని కరీంనగర్ చల్మెడ, దుర్శేడ్ ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. తక్షణమే రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు.

# మేడిగడ్డ ప్రాజెక్టును వర్షాకాలం లోపే మరమ్మతులు పూర్తిచేయాలి

## మాజీ ఎంపీ వినోద్‌కుమార్

మానకొండూర్ : మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా రాద్ధాంతం చేస్తూ బీఆర్ఎస్ సర్కార్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. వర్షాకాలంలోపే మరమ్మతులు పూర్తిచేసి మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూర్, కరీంనగర్, హుజూరాబాద్, చొప్పదండి, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఆయా మండలాల బీఆర్ఎస్ మండలాధ్యక్షులతో ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

వేసవి ప్రారంభానికి ముందే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగునీటి, కరెంట్ కష్టాలు వచ్చాయని రైతులు వాపోతున్నారని, ఇలా అయితే ముఫ్నుందు చాలా కష్టమేనని వినోద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం నీటిని కాల్వల ద్వారా గ్రామాల్లోని కుంటలు, చెరువులను నింపి భూగర్భజలాలను పెంచడంతో ధాన్యం ఉత్పత్తులు పెరిగి అన్నదాతలకు సాగునీటి కష్టాలు తప్పాయని గుర్తు చేశారు. దాదాపు పదేళ్లు తెలంగాణలో రైతులకు సాగునీటి, కరెంట్ కష్టాలు లేవన్నారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభానికి ముందే రైతులకు సాగు నీటి కష్టాలు వస్తున్నాయంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని తేల్చిచెప్పారు.

మేడిగడ్డ ప్రాజెక్టు ఎందుకు కుంగిందో..? దానిపై రేవంత్ సర్కార్ విచారణ జరిపించాలని కోరారు. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించాలే కానీ, మేడిగడ్డ బరాజ్ కుంగడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బూతద్దంలో పెట్టి చూపించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని మండిపడ్డారు. వచ్చే వానాకాలంలోపు మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తిచేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కానీ ప్రాజెక్టును మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేస్తే మొత్తం పిల్లర్లు కుంగిపోయి భారీ నష్టం వాటిల్లితే రైతాంగానికి తీవ్ర నష్టం కష్టం కలుగుతుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.



# మంత్రి సీతక్క మీటింగ్‌లో కరెంటు కట్..

## 20 నిమిషాలు పోయిన విద్యుత్

వరంగల్: కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు నిత్యకృత్యంగా మారాయి. సాక్షాత్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్న ముఖ్యమైన సమావేశంలోనే 20 నిమిషాలు కరెంటు పోయింది. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. సీతక్క మాట్లాడే సమయంలోనే అక్కడ కరెంట్ పోయింది. దీంతో సమావేశంలో పాల్గొన్న వారు కరెంటు కోతలపైనే చర్చించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు పెరిగాయని చెప్పుకున్నారు. దాదాపు 20 నిమిషాల పాటు కరెంట్ పోవడంతో మంత్రి సీతక్క అధికారులతో ఫోన్‌లో మాట్లాడగా చివర్లో కరెంట్ రావడంతో అందరూ చప్పట్లు కొట్టారు.కాగా, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక తరపున మంత్రి సీతక్కకు నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎఫ్ఐఆర్ నమోదు అయిన వారే కాకుండా కేసులు నమోదుకాని వారు ఎంతో మంది ఉన్నారని, వీరిని ఉద్యమకారులుగా



గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల వేదిక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# నవీన్ పట్నాయక్ పాపులర్ సీఎం!

## రెండో స్థానంలో యోగి.. 'ఇండియా టుడే' సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఒడిసా సీఎం నవీన్ పట్నాయక్ దేశంలోనే అత్యుత్తమ సీఎంగా ఖ్యాతి సంపాదించారు. ప్రజాదరణ రేటింగ్‌లో ఆయన ఏకంగా 52.7 శాతం సాధించారు. 51.3 శాతం ప్రజాదరణతో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రెండో స్థానంలో నిలిచినట్లు తాజా 'ఇండియా టుడే' మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో తేలింది. తర్వాతి ర్యాంకుల్లో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ(48.6శా-3), గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ (42.6శా), త్రిపుర సీఎం మాణిక్ సాహా (41.4శా) ఉన్నారు. బిజూ జనతాదళ్ అధినేత కూడా అయిన నవీన్.. ఒడిసాకు 22 ఏళ్లుగా అప్రతిహతంగా సీఎంగా కొనసాగుతున్నారు. ఇక సాహా కూడా ప్రగతిశీలకుడిగా పేరుపొందారు. అంకిత భావం, నిరాడంబరత, ఆయన సారథ్యంలో సాధించిన రాష్ట్రాభివృద్ధి ఆయనపై అభిమానం పెరగడానికి కారణాలని సర్వే పేర్కొంది.



## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/వైరా ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్)

తెలంగాణ శాసనసభలో సమగ్ర కుల గణన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారన్నారు. అనంతరం నామినేటెడ్ పదవుల్లో సగానికి పైగా పదవులు బీసీలకు కేటాయించాలని సీఎంని, డిప్యూటీ సీఎం భట్టి ని కోరారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



కొడకండ్ల,ఫిబ్రవరి18(అక్షరం న్యూస్ ): గౌడ జన హక్కుల పోరాట సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలో గల కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్,కమిటీ మండల అధ్యక్షుడు దండంపల్లి సోమయ్య గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల గౌడ సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో గౌడన్నల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దూలం సతీష్ గౌడ్,గోపా నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని నాగరాజు గౌడ్,కేజీకేఎస్ మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి గౌడ్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్మెట శేఖర్ గౌడ్,మామిడి మల్లయ్య గౌడ్, నర్మెట రాము గౌడ్,ఐల వెంకన్న గౌడ్,ఒడపల్లి రమేష్ గౌడ్,ఎరుకల సైదులు గౌడ్,నర్మట ఉపేందర్ గౌడ్, కూటికంటి సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు రూ.50,016 విరాళం



పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 18 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు గాను 50 వేల రూపాయలు మాదాసు సందీప్ పటేల్ – శ్రీ విద్య , ఆదివారం అందజేశారు. సందర్భంగా ఆలయ కమిటీ మాధురి మాట్లాడుతూ సందీప్ పటేల్ కు శ్రీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య యూత్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్)**


మానకొండూర్ మండలం కేంద్రంలో గల శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు.యూత్ క్లబ్ అధ్యక్షులుగా నెల్లి మురళి, ఉపాధ్యక్షులుగా మొగిలిపాక శ్రీకాంత్, కార్యదర్శిగా నెల్లి రవీందర్ ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గా ఎన్నికైన నెల్లి మురళిని క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు రెడ్డి నాగరాజు, నెల్లి శ్రీనివాస్, నెల్లి మారుతీ, బండి ఆంజనేయులు, నెల్లి భాస్కర్, నెల్లి అనిల్, నెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంచలనంగా మారిన ఎలక్టోరల్ బాండ్ల తీర్పు

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),ఫిబ్రవరి 18,అక్షరం న్యూస్.**

**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయని సీ.పీ.ఎం, కాంగ్రెస్ సహా మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా, సీ.జే.ఐ.జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎన్నికల బాండ్లు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని తీర్పు నిచ్చింది. ఎలక్టోరల్ బాండ్లు జారీ చేయకూడదని ఆదేశాలు కూడ జారీ చేసింది.అసలు ఎలక్టోరల్ బాండ్లు అంటే ఏంటి ? ఈ బాండ్ల పై ఇంత రాద్దాంతం ఎందుకు ? ఎలక్టోరల్ బాండ్స్ అంటే ఒక బాండ్ పేపర్. మన దేశానికి చెందిన వ్యక్తులు,సంస్థలు, దేశంలోని వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి ఈ ఎలక్టోరల్ బాండ్లను ఉపయోగిస్తారు. ఎలక్టోరల్ బాండ్లపై బ్యాంకులు ఎలాంటి వడ్డీ చెల్లించవు. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చే వారు బాండ్లను కొనుగోలు చేస్తారు.ఇవి కేవలం దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు లో మాత్రమే లభిస్తాయి. ఈ ఎన్నికల బాండ్లను ఎవరు కొనుగోలు చేశారో,వారి వివరాలు బ్యాంకు వద్ద రహస్యంగా ఉంటాయి. ఎన్నికల బాండ్ల పథకం కింద జమ చేసే విరాళాలకు పూర్తిగా పన్ను మినహాయింపు ఉంటుంది.ఒక వ్యక్తి లేదా సంస్థ పరిమితి లేకుండా ఎన్ని బాండ్లయిన కొనుగోలు చేయవచ్చు. నిబంధనల ప్రకారం ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద రిజిస్టర్ చేయబడిన రాజకీయ పార్టీలు మాత్రమే ఈ ఎలక్టోరల్ బాండ్లను స్వీకరించేందుకు అర్హత ఉం




టుంది. ఎన్నికల బాండ్ల పథకాన్ని 2017-2018 ఆర్థిక సంవత్సరంలో అప్పటి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో దీన్ని తొలిసారిగా ప్రవేశ పెట్టారు. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు ఈ ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని తీసుకుచ్చారు. మొదటిసారి ఈ బాండ్ల అమ్మకాలు 2018లో జరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు ఎలక్టోరల్ బాండ్లు బ్యాంకులు నిర్దేశించిన మాసాల్లో జారీ చేయడం జరుగుతుంది. పైగా ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన తేదీ నుంచి 15 రోజులలోపు ఖాతాదారులు వాటిని తమకు నచ్చిన పార్టీకి అందజేయాల్సి ఉంటుంది. గత 6 ఏళ్లలో ఎలక్టోరల్ బాండ్లు విక్రయించడం ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు కలిపి సుమారు పదహారు వేల ఐదు వందల కోట్లు సమకూర్చినట్లు సమాచారం, అందులో దాదాపు 10 లక్షల కోట్ల పై చిలుకు అధికార బి.జె.పి పార్టీ కు రావడం తో ఈ ఎలక్ట్రోరల్ బాండ్ల విషయం సంచలంగా మారింది. ఈ ఎలెక్ట్రోల్ బాండ్ సమాచార హక్కును ఉల్లంఘిస్తుందని, అవినీతిని ప్రోత్సహిస్తుందని, అధికారంలో ఉన్న పార్టీకి అత్యధికంగా విరాళాలు వస్తున్నాయని, ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయని ప్రతిపక్ష పార్టీ ల ఆక్షేపణ, దేశ ఉన్నత న్యాయ స్థానం కూడ ఎలెక్ట్రోల్ బాండ్లు విషయం లో అభ్యంతరాన్ని వ్యక్తం చేసి, బాండ్లు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని తీర్పు నిచ్చింది.పైగా ఎలక్టోరల్ బాండ్లు జారీ చేయకూడదని ఆదేశాలు కూడ జారీ చేయ డం తో అన్నీ ప్రముఖ పార్టీ లకు వస్తున్న విరాళాలకు బ్రేక్ వేసినట్లయ్యింది. తద్వారా పార్టీ ఫండ్ లో తగ్గుదల తో పాటు, పార్టీల్లో డబ్బు ప్రమేయం తగ్గే అవకాశం ఉండొచ్చనేది కొందరు మేధావుల అభిప్రాయం.

## మేడారం జాతరకు కొత్తగూడెం నుంచి ఆర్టీసీ బస్సులు రెడీ





- సమ్మక్క మరియు సారలమ్మల పోరాటాన్ని జ్ఞాపకమే మేడారం జాతర
- జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించండి
- అవసరమైతే ప్రైవేటు బస్సులను అద్దె ప్రాతిపదిక ఏర్పాటు చేయాలి కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.18/అక్షరం న్యూస్‌బీ భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే దేవతలను గౌరవించే గిరిజన పండుగ సమ్మక్క సరలమ్మ జాతర లేదా మేడారం జాతర. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని మేడారంలో జాతర ప్రారంభమవుతుంది. ఇది అన్యాయమైన చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో తల్లి మరియు కుమార్తె సమ్మక్క మరియు సారలమ్మల పోరాటాన్ని జ్ఞాపకం చేస్తుంది. కుంభమేళా తరువాత, మేడారం జాతర దేశంలో అత్యధిక సంఖ్యలో భక్తులను ఆకర్షిస్తుందని నమ్ముతారు. 2012 లో 10 మిలియన్ల మంది ప్రజలు సందర్శించినారు అని ఒక అంచనా. గిరిజనుల దేవతలు వారిని సందర్శిస్తారని నమ్ముతున్న సమయంలో మేడారంలో దీనిని జరుపుకుంటారు. ములుగులో మిగిలి ఉన్న అతిపెద్ద ఫారెస్ట్ బెల్ట్, దండకారన్యలో భాగమైన ఏటూర్ నాగారం వన్యప్రాణుల అభయారణ్యంలో మరం ఒక మారుమూల ప్రదేశం. సమ్మక్క యొక్క అద్భుత శక్తుల గురించి అనేక ఇతిహాసాలు ఇక్కడ ఉన్నాయి.

### కొత్తగూడెం బస్టాండులో మేడారం జాతర బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

మేడారం జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వ రవాణా వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకాన్ని కలిగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్లో మేడారం జాతరకు ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రత్యేక బస్సులను ఆదివారం కూనంనేని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి సేవా శిభిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జాతరకు 140 బస్సులు ఏర్పాటు చేసినప్పటికి భక్తుల రద్దీ పరిగణలోకి తీసుకొని స్థానికంగా ఉండే ప్రైవేటు బస్సులను అద్దెప్రాతిపదికన వినియోగించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణ పాంగణంలో ముమ్మరంగా పారిశుద్ధ్యపనులు చేపట్టడంతో పాటు విద్యుత్, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. డిపో అధికారులతోపాటు, సిబ్బంది వారం రోజులపాటు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని తద్వారా మేడారం జాతరకు ఉత్తమ సేవలందించిన డిపోగా పేరుతేవాలని సూచించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మేడారం జాతర ప్రత్యేక బస్సులకు కూడా అమలు చేయడం అభినందనీయమని, ఈ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి నష్టపోవద్దని, సురక్షిత ప్రయాణంకోసం ఆర్టీసి సేవలను ఆశ్రయించాలని కోరారు. కొత్తగూడెం డిపో పరిధిలో 30 ఆర్టీసి సంస్థ బస్సులు మరో 34 ప్రైవేటు బస్సులు ప్రయాణ సేవలు అందిస్తున్నాయని, వీటి సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, డిపో మేనేజర్ వెంకటేశ్వర్రావు, ఫోర్మెన్ రాంబాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సునిత, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, కె. రత్నకుమారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, యు. హరీష్, నాయకులు గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో 8 బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు

ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 19(అక్షరం న్యూస్)

ఆదివారం అంబేద్కర్ స్టేడియం వేదికగా జరిగిన బాక్సింగ్ అసోసియేషన్ పోటీల్లో కనగర్తి కి చెందిన విధ్యార్థులు ఏకంగా ఎనిమిది మంది బంగారు పథకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎన్నిక నిగయ్యారు ఈ నేపథ్యంలో ఈనెల 21 బుధవారం హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఈ ఎనిమిది మంది విద్యార్థులు పల్గొనబోతున్నారు.

పతకాలు సాధించిన విధ్యార్థులు

1. రాయిళ్ళ కల్యాణీ 2. పెండెం కావ్య శ్రీ 3. దామ రిషి చరని
4.వేల్పుల అక్షిత 5.కొలిపాక అక్షర 6. రాయిల్లా బాలరాజు
7. ఒల్లే అక్షయ్ కార్తీ 8. పెండెం పవన్ లు రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోతున్నారు. ఆటల్లో పిల్లల ప్రతిభ పట్ల ఎంఈఓ రాజయ్య .పాఠశాల హెచ్ఎం వై.రమేష్ మరియు పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు ఆనందమ్ వ్యక్తం చేశారు..



## గిరిజన కుటుంబాలకు మేలు జరిగేలా

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఐటీడీఏ పరిధిలో గిరిజన జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అందాల్సిందే
- 100 పడకల ఆస్పత్రి మొదలుకొని పీహెచ్సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి
- ఐటీడీఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతాం ఉప ముఖ్యమంత్రి : మల్లు భట్టి విక్రమార్క








భద్రాద్రి జిల్లా/ భద్రాచలం /ఫిబ్రవరి. 18/ అక్షరం న్యూస్

గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్యా, వైద్యం, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకులాలలో విద్యా వ్యవస్థను బలోపేతం చెసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసి గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా వైద్యం ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటీడీఏ పరిధిలో గిరిజన జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇట్టి విషయమై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని ఇంటర్ నుండే ఉన్నత చదువులకు వెళ్లేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. పోడు భూములల్లో వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు 2005 సంవత్సరం ఆగస్టు 9వ తారీఖు నాడు మూడున్నర లక్షల ఎకరాలకు సోనియా గాంధీ మరియు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్ రెడ్డి సీఎం హయాంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఆ రోజులలో పాఠశాలలు, హాస్టల్స్ లో స్వయంగా పరిశీలించి సమస్యలన్నీ తెలుసుకొని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల సమస్య మరియు ఏఎన్ఎం, అంబులెన్స్ సమస్య ఉన్నట్లు మా దృష్టికి వచ్చినందున, ప్రస్తుతం రిమోట్ ఏరియా పి హెచ్ సి లలో సరిపడే సిబ్బంది లేకపోతే లోకల్ గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతి,యువకులకు కాంట్రాక్టు బేస్ పై నియమించి గిరిజనులకు వైద్య సేవలు అందే విధంగా చూడాలని సూచించారు. 100 పడకల ఆస్పత్రి మొదలుకొని అన్ని పీహెచ్సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని 24 గంటలు పని చేసే విధంగా సంబంధిత వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఐటీడీఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని, ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి మండలంలో ఫ్రూట్ ప్లాంటేషన్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. గిరిజన రైతులకు అధిక శాతం నిధులు కేటాయించి ఆయిల్ ఫామ్ సాగుకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామని ,ఆ దిశగా గిరిజన రైతుల కొరకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి దృష్టి పెట్టాలని అలాగే గిరిజన రైతుల భూ సమస్యలు పరిష్కరించి భూ పంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ఇందిర జలప్రభ కార్యక్రమంలో గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు భూముల అభివృద్ధి చేయడం జరిగిందని, మరల ఆ పథకాన్ని పునం ప్రారంభించడానికి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసే పంపిస్తే త్వరలో ఇందిరా జల ప్రభ పథకాన్ని ప్రారంభిస్తామని అధికారులను సూచించారు. అలాగే గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఆటంకం కలిగించకూడదని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పని చేసే టీచర్లకు ఆయాలకు పెండింగ్ వేతనాలు త్వరలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని, మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జిల్లా అధికారుల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



### ఐటీడీఏ సమావేశాలు సకాలంలో జరపండి కొత్తగూడెం ఎమ్మెల్యే..కూనంనేని సాంబశివరావు

ప్రతి మూడు నెలలకు జరగాల్సిన పాలక మండల సమావేశాన్ని ఏళ్లు తరబడి జరపడం లేదని, ఇకనుంచి అయినా సమయానికి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏ పాలక మండల సమావేశాన్ని నిర్వహించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ లో నిర్వహించిన పాలకమండలి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు ...ఐటిడిఏ పరిధిలోని అనేక ఏజెన్సీ మండలాల్లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు .పోడు భూములకు పట్టాలిచ్చి నప్పటికీ సాగు చేసుకునేందుకు బోరు బావులు వేసుకోవడానికి అటవీ శాఖ అనుమతులు రావడంలేదని దీనిపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలని కోరారు. అటవీ అనుమతులు మూలంగా అనేక అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని ప్రతి దానికి రూల్స్ అనకుండా సమన్వయముతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కొంత వెసులుబాటు అవసరమని ఆ దిశగా చొరవ చూపాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎన్.ఏ.సి సెంటర్ ఏర్పాటు కోసం కసరత్తు చేస్తున్న తరుణంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సెంటర్ ఏర్పాటుకు చరవచూపటం అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పార్లమెంటు సభ్యులు కవిత, శాసనసభ్యులు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్ల%శీ% వెంకటరావు ఎమ్మెల్సీ తాతా మధు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు విపి గౌతమ్, ప్రియాంక అలా, ఐటీడీఏ ప్రతీక్ జైన్, ఓ ఎస్ డి కృష్ణ భాస్కర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్‌కు భారీగా తరలిన జిల్లా నేతలు

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.18/అక్షరం న్యూస్

ఐదెకరాల్లో 'పీఎస్ఆర్ ప్యాలెస్' సెట్టింగ్.... ఇరవై ఐదు ఎకరాల్లో నోరూరించే వెజ్, నాన్ వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు..... మరో నలభై ఎకరాల్లో వాహనాల పార్కింగ్.... మొత్తంగా 70 ఎకరాల్లో జరిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన ఈ వేడుకకు కొత్తగూడెం నియోజకవర్గ కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి నుండి కల్లూరు (మండలం)నారాయణ పురానికి భారీ సంఖ్యలో బయలుదేరిన ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని లోహిత్ రెడ్డి భవాని దంపతులను దీవించారు.





## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

ఎస్పై అశోక్ రెడ్డి



ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 19 (అక్షరం న్యూస్) ఆదివారం

ఓదెల మండలంలోని కొలనూర్ మడక జయలకుంట గ్రామాలలో నిర్వహించబోయే సమ్మక్క సారలమ్మ జాతర సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన పొత్కపల్లిఎస్సై అశోక్ రెడ్డి : అనంతరం మీడియాతో మాట్లాడుతూసమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు .సమ్మక్క సారలమ్మ జాతర కు భక్తులు హాజరై మొక్కులు సమర్పించుకుంటారని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధిక రద్దీ ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, పోలీస్ బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటాయని సూచించారు ప్రశాంతంగా జాతర జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో బైరి రవి సంజీవరెడ్డి సామ శంకర్ చంద్రారెడ్డి తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## 'నీట్' రాసే ముస్లింలు ఈడబ్ల్యూఎస్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి. 18/ అక్షరం న్యూస్ ఈ ఏడాది మే 5న జరగనున్న 'నీట్' 2024 కు హాజరు కానున్న ముస్లిం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 10శాతం రిజర్వేషన్ సౌకార్యం ఉన్నందున ముస్లిం విద్యార్థులు తమ ప్రాంతంలోని మీ సేవ కేంద్రాల్లో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ లు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని తద్వార ఎంబీబీఎస్, డెంటల్ , ఆయుష్ , బీవీఎస్సీ మరియు ఏహెచ్ సీట్లలో రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ పొందే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8520860785 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## ఇదేనా మాకు ఇచ్చే గౌరవం....?

- ప్రజల పక్షాన సమస్యలపై వివరించే అవకాశం కల్పించరా...?
- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : నేడు భద్రాచలంలో జరుగు తున్నటువంటి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం పాలకమండలి సమీక్ష సమావేశానికి. భద్రాచలం డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను అనుమతించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే అజీమ్,కంభంపాటి సురేష్, రాజారాం, రేపాక రాంబాబు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాలకమండలి సమావేశాల్లో వినతి పత్రాలకు తమకు అవకాశం కల్పించే వారని. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న తొలి పాలకమండలి సమావేశంలో తమను గేటు వద్ద నిలిపివేయడంపై ఇదేనా మిత్రపక్షం కు ఇచ్చే మర్యాదా.అంటూ మండి పడ్డారు..నేడు రాష్ట్రంలో .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని, అలాంటి మిత్రపక్షమైన తమను గేటు వద్ద నిలిపి అవమానించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎజెండా త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

## కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో గరుడ ముడి కార్యక్రమం..

- నృసింహ దీక్షాపరులతో భద్రగిరి ప్రదక్షిణ.
- మనిషిని సన్మార్గం నడిపించే ఆయుధమే దీక్ష డా. కృష్ణ చైతన్య స్వామి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18 /అక్షరం న్యూస్ : కల్పవృక్ష నారసింహ స్వామివారి దివ్య సన్నిధిలో నృసింహ దీక్ష తీసుకున్న స్వాములకు దీక్ష విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. స్వాములు,భక్తులతో ఆశ్రమం సందడిగా మారింది. నృసింహ నామంతో భక్తులు ఆనందంగా భజనలు చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ దీక్ష అంటే మనిషిని సన్మానంలో నడిపించే సాధనమని మనిషి మార్పుకి కారణం దీక్ష అని అటువంటి మహా శక్తి కలిగిన నృసింహ దీక్ష ను ప్రతి సంవత్సరం కొన్ని వందల మంది స్వీకరిస్తూ ఉన్నారని దీక్షా కాలంలో చివరి మూడు రోజులు ప్రతి రోజు లక్ష గోమయ పిడకలతో విశేషమైన హోమ ద్రవ్యాలతో నృసింహయాగం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు గరుడ ముడితో భద్రగిరి ప్రదక్షిణ చేయడం జరిగినదని అన్నారు.దీక్ష తీసుకోవాలంటే భగవంతుని అనుగ్రహం ఉండాలని, కోటానుకోట్ల రూపాయలు ఉన్నా భగవంతుని అనుగ్రహం లేకపోతే ఏమీ చేయలేమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి,నృసింహ దీక్షాపరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సమస్యలను పరిష్కారం కోసం వినతి పత్రాలు ఇవ్వడానికి వెళితే కనీసం పట్టించుకోని మంత్రులు

### రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : ఉమ్మడి ఐటిడిఏ సంవత్సరాల తరబడి పాలక మండలి సమావేశాలు జరగని ఐటిడిఏ పాలకమండల సమావేశానికి ముగ్గురు మంత్రులు ఇన్చార్జి మంత్రి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్థిక శాఖ. ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను కలవడం కోసం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ సమస్యలు పరిష్కారం కోసం వినతి పత్రాలు ఇవ్వడానికి వెళితే కనీసం పట్టించుకోని మంత్రులు అని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య విమర్శించారు, ఆయన మాట్లాడుతూ అసలు భద్రాచలం ఉమ్మడి ఐటీడీఏ పరిధిలో ఆదివాసీల సమస్య పరిష్కారం కానీ పాలకమండలి సమావేశం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు, 2016 నుండి 2023 వరకు సుమారు 280 కోట్లు తునికాకు కార్మికుల రావలసిన బోనస్ గత ప్రభుత్వం కొంత ఇచ్చే ప్రయత్నం చేసింది మిగిలిన వారందరికీ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశానికి ఇచ్చిన మంత్రుల్ని కోరారు, అదేవిధంగా సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న పోడు భూములకు అక్కుపత్రాలు గత ప్రభుత్వం కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకుందని మరి ఇప్పుడు మిగిలిన వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, జీవో నెంబర్ 3 నీ 2020 బిజెపి కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కరోనా లాక్ డౌన్ కాలంలో ఏప్రిల్ 22 తారీఖున రద్దుచేస్తూ తీర్పునిచ్చిన అందరికీ తెలిసిందే కానీ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ త్రీ ని ఆర్డినెన్స్ ద్వారా అమ్ములు చేయాలని అమలు చేసే అధికారం గవర్నర్ ఉంటుందని ఈ సందర్భంగా మంత్రులు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది, అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలు ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి కోసం ఎదురుచూస్తున్న ఇంతవరకు ఏజెన్సీ డిఎస్ ని ప్రకటించలేదని వెంటనే ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు, అదేవిధంగా భద్రాది కొత్తగూడెం జిల్లాలో వలస ఆదివాసీలు సుమారు 25వేల మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నివసిస్తున్నారని గత 40 సంవత్సరాల క్రితం మన ఉమ్మడి రాష్ట్రానికి వచ్చిన వారందరికీ ఎస్టి కోయ తెగకు చెందిన ధ్రువీకరణ పత్రాలు జరిచేయాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఆ సమస్యను అజ్ఞానం చేసి పరిష్కారం చేసే విధంగా కృషి చేద్దామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అంతర్గత రోడ్లు. ఇంటి పన్నులు రేషన్ కార్డులు కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు, పాలకమండలి సమావేశం జరగాల్సిన తీరు ఇలా కాదు అని ఐటిడిఏ పాలకమండలి సమావేశం ఏర్పాటు చేయటం పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన ఎద్దేవా చేశారు, భవిష్యత్తులో మూడు నెలలకు ఒకసారి ఐటీడీఏ పాలకమండలి సమావేశం జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పాలకమండలి సమావేశం అంటే ఈ జిల్లా పరిధిలో ఉన్న జడ్పీటీసీలు ఎంపీపీలు ఎమ్మెల్యేలు ఎంపీలు సమస్యల మీద మాట్లాడిన తర్వాత సమావేశం సమీక్ష చర్చలు జరుగుతాయని అసలు సమావేశం ఒక రోజంతా జరిపే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన గుర్తు చేశారు, ఏదో తూతూ మంత్రంగా గంట రెండు గంటలు సమావేశం జరపడంలో అర్థం లేదని ఉమ్మడి జిల్లా అంతా ఉన్నటువంటి సమస్యలు పైన చర్చ జరగాలంటే కచ్చితంగా రోజంతా సమావేశం జరిపితేనే సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి జరుగుతుందని అన్నారు, సమస్యలతో కూడిన వినతి పత్రాలు సమర్పించడానికి వచ్చిన వివిధ ఆదివాసి సంఘాలు రాజకీయ పార్టీలకు కూడా అవకాశం కల్పించలేదని ఆవేదన చెందారు భవిష్యత్తులో ఇదే తీరు కొనసాగితే ఆందోళన పోరాటాలు తప్పవని హెచ్చరిక చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరీ నాగేశ్వరరావు మడివి రమేష్ సున్నం గంగ, జిల్లా కమిటీ సభ్యులు కుంజ శ్రీను, సోయం జోగారావు, మడకం నాగేశ్వరావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు..

# పాలకమండలి సమావేశం కేవలం మొక్కుబడి కార్యక్రమంగా ఉంది

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : ఐ టి డి ఏ లో జరిగిన పాలకమండలి సమావేశం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరగాలి. అలా కాకుండా స్థానిక ఎమ్మెల్యే ని అవమానించే విధంగా వేదిక మీదికి పిలవకుండా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు వేదిక మీద ఉండి మాట్లాడటం స్థానిక ఎమ్మెల్యే ని విస్మరించినట్లు స్పష్టంగా కనబడుతుంది కావున ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యేకు వేదిక పంచుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. ప్రజాప్రతినిధులకు వేదిక మీద కూర్చునే అవకాశం ఇచ్చి స్థానిక సమస్యలపై అధ్యయనం చేసే విధంగా ఉండాలని ఈరోజు జరిగిన పాలకమండలి సమావేశంలో భద్రాచల ప్రాంత సమస్యలపై కూడా చర్చించకుండా కేవలం మొక్కుబడి కార్యక్రమంగా ఉందని....బిఆర్ఎస్ భద్రాచలం మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఖండించారు.

# పాలక మండలి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేకి అవమానం..

- వేదిక మీదికి ఆహ్వానించని వైనం
- తీవ్రంగా ఖండించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : .

ఐ టి డి ఎ లో పాలకమండలి నిర్వహించడం జరిగింది ఈ పాలక మండలి సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐ టి డి ఎ. పి ఓ జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాలక మండల సమావేశంలో పాల్గొనడం జరిగిందనీ కానీవేదిక మీదకు స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావును ఆహ్వానించకపోవడం పట్ల ఎమ్మెల్యేని అవమాన పర్చినట్లు అయిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుంజ రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుంజ రమా దేవి మాట్లాడుతూ... గిరిజన సమస్యల పైన. ఐటిడి ఏ ఆవరణలో జరుగుతున్న పాలక మండల సమావేశం గిరిజనుల సమస్యల పైన ఈ ప్రాంత అభివృద్ధి కోసం ముందుగా ప్రణాళికలు రూపొందించడం కోసం జరుగుతున్న సమావేశంలో భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ను. వేదిక మీద కు ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించే బాధ్యత ఎమ్మెల్యేకి ఉందని కానీ సమస్యలను ప్రస్తావించడానికి అవకాశం ఇవ్వకపోవడం చాలా దారుణమైన అంశమని ఆమె మండిపడ్డారు. ఒక సాధారణమైనటువంటి వ్యక్తిగా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆదివాసి ఎమ్మెల్యేకి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. కావాలని కుట్రపూరితంగా తెల్లం వెంకట్రావును అవమానపరిచారని ఆమె అన్నారు. ఆదివాసి ఎమ్మెల్యే అవటం వలనే ఆయన్ని అగౌరవపరిచారని పాలక మండలి. బే షరత్ గా ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యేను వేదిక మీదికి ఆహ్వానించాలని ఈ ప్రాంత సమస్యల పైన చర్చ జరిపి సమగ్ర నివేదిక రూపొందించాల్సిన బాధ్యత అధికారుల పైన ఉన్నదని కానీ అలా జరగకుండా స్థానిక ఎమ్మెల్యేని ఒక సాధారణమైన వ్యక్తిగా చూడటం రాజ్యాంగ విరుద్ధమని ఆమె తెలిపారు ఇప్పటికైనా పాలకమండలి నిర్వాహకులు పునర్ ఆలోచన చేసి చేసిన తప్పును సవరించుకోవాలని ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పుగా ఆదివాసీలు పరిగణిస్తున్నారని. ఇది యావత్తు ఆదివాసులకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. అంతేగాకుండా ఆదివాసి సమస్యల పైన ఆదివాసి సంఘాలు వినతి పత్రాలు ఇవ్వటానికి కూడా ప్రవేశానికి కూడా నోసుకోలేని పరిస్థితి దాపరించటం పట్ల ఆదివాసి సంఘాలు తీవ్రంగా ఖండించాయి ఆదివాసుల సమస్యలు చెప్పుకోవడం కోసం కూడా అనుమతి లభించకపోవడం పట్ల ఎవరికోసం ఈ పాలకమండలి ఏర్పాటు జరిగిందని ఆమె నిలదీశారు. ఆర్భాటంగా తూతూ మంత్రంగా చేయడం కోసం ఈ పాలక మండలి ఏర్పాటు జరిగిందని ఎద్దేవా చేశారు. ఆదివాసుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐటీడీఏ సంస్థల్లో కూడా ఆదివాసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరి తేటతెలమవుతుందని ఆమె మండిపడ్డారు. ఇకనైనా తీరు మార్చుకొని ఆదివాసుల అభివృద్ధికి కేంద్రంగా ఉన్న ఐటీడీ ఏ సమావేశాలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదివాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యేను గౌరవించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మల్లన్న ఆలయానికి భక్తుల తాకిడి





ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 19

(అక్షరం న్యూస్) ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భారీగా వివిధ జిల్లాల నుండి కాకుండా రాష్ట్రాల నుండి కూడా భక్తులు చేరుకొని మొక్కలు చెల్లించుకున్నారు దర్శనానికి వచ్చిన భక్తులకు వసతులు అంతంత మాత్రమే ఉన్నాయని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఆలయంలో ప్రతి దుకాణం కాడ ధరల పట్టిక ఉండాలని దానికి టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాలని ఆ నిబంధనలు ఎక్కడ కనబడటం లేదని ఏ సమస్య అయినా అడుగుదామంటే టోల్ ఫ్రీ నెంబర్లు లేకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఆలయంలో ప్రతిదీ విచ్చలవిడిగా విపరీతమైన దోపిడీ జరుగుతుందని ఒగ్గు పూజారులు సైతం పట్నం మీద 300 నుండి 500 వరకు వసూలు చేస్తున్నారని దీనిపై ఎవరికి చెప్పాలో టోల్ ఫ్రీ నెంబర్ లేక కంప్లైంట్ చేసే పరిస్థితిలో లేవని ఎవరికి చెప్పిన పట్టించుకోవడంలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక సౌకర్యాలు సామూహిక మరుగుదొడ్లు మహిళా భక్తులకు స్నాన ఘట్టాలు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారని వాహన పార్కింగ్ లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఆలయానికి ఇంత ఆదాయం ఉన్న అభివృద్ధి చేయకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు నిత్య కళ్యాణం పచ్చుతరం విరజిల్లుతున్న ఈ ఆలయంలో అభివృద్ధి లేకపోవడం సోషనీయమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఆలయాన్ని అభివృద్ధి చేసి అన్ని విధాల భక్తులకు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

### ఆలయానికి అభివృద్ధి జరగడం లేదు

మరో శ్రీశైలం గా పేరుగాంచిన శ్రీ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి అభివృద్ధి జరగడం లేదని.. అదే విధంగా భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టాలు గాని సాంఘిక మరుగుదొడ్డు గాని లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.

**తెలువక లక్ష్మయ్య భక్తుడు పచ్చనూరు**

### భక్తులు ఇబ్బంది పడుతున్నారు

కోరుకున్న వారికి కొంగుబంగారమైన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి సరైనటువంటి సౌకర్య లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఎన్నో ఏళ్ల నుంచి వస్తున్నామని ఏమాత్రం అభివృద్ధి జరగలేదని భక్తుల నుంచి నిలువు దోపిడీ చేస్తున్నారని అదేవిధంగా ఎవరికి చెప్పిన చర్యలు తీసుకోకపోవడం చాలా విడ్డూరమని ఇప్పటికైనా ప్రభుత్వం మారిన ఆలయానికి అన్ని వసతులు కల్పించాలని కోరారు

**భక్తుడు విజయ్ కుమార్ కరీంనగర్**

# ఘనంగా సేవలాల్ జయంతి వేడుకలు

ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్ : .

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సింగరేణి మండలం. మాణిక్యరం గ్రామం. గుడితండ లో యూత్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు భోగ్ బండార్ కార్యక్రమంలో గుడితండా బంజారా నాయకుడు భూక్యా హుసేన్ నాయక్ .కర్బురి ధరవత్ రాములు.మాజీ డీసీసీబీ డైరెక్టర్ దారవత్ బద్దులాల్ మాణిక్యరం గ్రామం మాజీ సర్పంచ్ లు భూక్యా రంగారావు.దారవత్ కిషన్.మరియ తండా నాయకులు.భూక్యా కోటయ్య.దారావత్ వికాస్.మాణిక్యరం మత్స్య శాఖ అధ్యక్షులు భూక్యా భాష.భూక్యా వచ్చా.దారవత్ వస్త్రం. భూక్యా సురేష్. దారవత్ వినోద్.వీరు. రాంజ్యా.దారవత్ వీరన్న.భూక్యా నగేష్.బాదావత్ బిక్షం. బాలాజీ. భూక్యా కిషన్. కొండయ్య. సత్యం.భూక్యా మోహన్.భూక్యా రమేష్.శ్రీను.లకవత్ రమేష్. అజ్మీర్ నగేష్.లాల.రాజేష్. మోహన్. సంజయ్.భూక్యా తరుణ్ .ధారవత సుధీర్. మహేష్.భూక్యా తరుణ్. కిరణ్.బాలు.తండావాసులు మహిళలు హాజరై విజయవంతం చేశారు



# విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

- బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి చేసింది ఏమీ లేదు
- మహిళా సంఘాల బలోపేతం కోసం వడ్డీ లేని రుణాలు
- అర్హత ఉన్న గిరిజన రైతులందరికీ పోడు పట్టాలు
- గిరిజన నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీమ్స్
- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఐటీడీఏ పాలక మండలి సమావేశంలో మంత్రులు భట్టి, కోమటిరెడ్డి, తుమ్మల




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్

గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా ముఖ్యంగా విద్యా వైద్యం ఆశ్రమ పాఠశాలలో మరియు గురుకులాలలో విద్యా వ్యవస్థ అనేది ప్రతిష్టంగా ఉండాలని ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసి గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా వైద్యం ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటీడీఏ పరిధిలో గిరిజన జీవనస్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అనేది అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువులు వెళ్లడానికి కావలసిన సహాయ సహకారాలు మరియు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని ఇంటర్నుండే ఉన్నది చదువులకు వెళ్ళని విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నందున 2005 సంవత్సరం ఆగస్టు 9వ తారీఖు నాడు మూడున్నర లక్షల ఎకరాలకు సోనియా గాంధీ మరియు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్ రెడ్డి సీఎం హయాంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఆ రోజులలో పాఠశాలలు హాస్టల్స్ ను స్వయంగా పర్యటించి వాటి సమస్యలన్నీ తెలుసుకొని చాలా వరకు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల సమస్య మరియు ఏఎన్ఎం అంబులెన్సు సమస్య అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చినందున ప్రస్తుతం రిమోట్ ఏరియా పి హెచ్ సి లలో సరిపడే సిబ్బంది లేకపోతే లోకల్ గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు కాంట్రాక్టు బేస్ పై నియమించి గిరిజనులకు వైద్య సేవలు అంది విధంగా చూడాలని అలాగే 100 పడకల ఆస్పత్రి మొదలుకొని పీహెచ్సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని 24 గంటలు పని చేసే విధంగా సంబంధిత వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఐటీడీఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి మండలంలో ఫ్రూట్ ప్లానిషన్స్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని గిరిజన రైతులకు అధిక శాతంలో నిధులు ఇచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవడానికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామని ఆ దిశగా గిరిజన రైతుల కొరకు జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి దృష్టి పెట్టాలని అలాగే గిరిజన రైతులకు భూ సమస్యలు ఎక్కడ ఉన్న వాటిని పరిష్కరించే భూ పంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు. ఇందిరా జల ప్రభ కార్యక్రమంలో గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు భూముల అభివృద్ధి చేయడం జరిగిందని మరల ఆ పథకాన్ని పున ప్రారంభించడానికి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసే పంపిస్తే త్వరలో ఇందిరా జల ప్రభ పథకాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఆటంకం కలిగించకూడదని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తా మని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పని చేసే టీచర్లకు ఆయాలకు పెండింగ్ వేతనాలు త్వరలో అందే విధంగా చర్యలు తీసుకుం టామని మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటా మని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతిని ధులు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ జిల్లా అధికారుల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గిరిజన అభివృద్ధికి నిధులు ఇస్తాం కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పై చదువులు చదవలేక డిగ్రీ ఇంటర్ పదవ తరగతి వరకు చదువుకున్న గిరిజన యువతి యువకులు శిక్షణలో తీసుకొని వారి కుటుంబాలను పోషించుకోవడానికి జిల్లా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ మరియు ఐటీడీఏ వైటిసి ద్వారా వివిధ రకాల శిక్షణలో ఇవ్వడం చాలా సంతోషమని దానిలో ముఖ్యమైనది న్యాక్ సంస్థ ద్వారా నిష్ణాతులైన ఫ్యాకల్టీలచే ప్రత్యేక శిక్షణలు ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం మధిర కొత్తగూడెం ఖమ్మం ఇల్లందు మండలాలలో యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. అలాగే 1975వ సంవత్సరంలో గిరిజనుల అభివృద్ధి కొరకు ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా పౌలు భూముల పట్టాలు రైతుబంధు రైతు భరోసా గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించి గిరిజనుల అభివృద్ధికి పాటుపడాలని అలాగే జిల్లా అభివృద్ధి కొరకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఆ నిధులతో గిరిజన గ్రామాల అభివృద్ధితోపాటు నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు శాసనసభ్యులు అధికారులు సమన్వయంతో గిరిజనుల కొరకు గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్య గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు బోర్లు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.

## గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలి.. తుమ్మల

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో తాగునీరు కరెంటు రోడ్డు సౌకర్యం గిరిజన విద్యార్థిని విద్యార్థులకు నాణ్యత గల విద్య అందిస్తే గిరిజన కుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయని ఆ దిశగా అధికారులు చాలా కష్టపడి పనిచేసి గిరిజనుల మెప్పు పొందినప్పుడే మీరు చేసే పనికి సంతృప్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు. కొండ రెడ్ల కుటుంబాలు నివసించే చోట ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రస్తుతం అశ్వరావుపేట మండలంలో పూసుకుంట గోగులపూడి గ్రామాలలో అధిక శాతం కొండరెడ్ల కుటుంబాలు ఉన్నాయని ఆ కుటుంబాలపై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పిస్తే సమస్య అనేది చాలా వరకు తీరిపోతుందని అలాగే గిరిజన విద్యార్థిని విద్యార్థుల కొరకు రెసిడెన్షియల్ పాఠశాలలో ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తే విద్య అనేది అభివృద్ధి చెందుతుందని అందుకు నియోజకవర్గాల వారీగా శాసనసభ్యులు మీ పరిధిలోని గ్రామాలు ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యం గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు ఫారెస్ట్ కు సంబంధించిన భూ సమస్యలు గిరిజన రైతుల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకాలు ట్రైకార్ ద్వారా గిరిజన యువతి యువకులకు అందజేసే పథకాలు సకాలంలో అందిస్తే గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందడమే గాక భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా వారి కుటుంబాలను పోషించుకుంటారని అన్నారు.

## ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తున్నాం.. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్

ఐటీడీఏ ద్వారా గిరిజనుల కొరకు ప్రవేశపెట్టిన సమగ్ర సమాచారాన్ని ఆయన గౌరవ మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో ముఖ్యంగా విద్యా వైద్యం పోడు భూముల సమస్యలు గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అలాగే ట్రైకార్ ద్వారా 80 శాతం సబ్సిడీపై రుణాల వెసులుబాటు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థుల కొరకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 24 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండు గిరిజన వసతి గృహాలు 10 గిరిజన కళాశాల వసతి గృహాలు 11 పనిచేస్తున్నాయని గిరిజన విద్యాభివృద్ధి కొరకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. భద్రాచలం పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఒకటి సాధారణ ఆసుపత్రి ఒకటి ఏరియా ఆసుపత్రి 2 సామాజిక ఆసుపత్రిలో 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల 38 ఆరోగ్య ఉప కేంద్రాలు 329 పల్లె దవఖానాలు 193 బస్తీ దవాఖానాలు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్స్ నాలుగు గిరిజన నర్సింగ్ ట్రైన్ స్కూల్ ఒకటి పనిచేస్తున్నాయని అత్యవసర వాహనాలు 108 వాహనంలో 27 102 వాహనం 24 గిరిజనుల అత్యవసర సేవల కొరకు వినియోగిస్తున్నామని అన్నారు. అలాగే ట్రై కార్ ద్వారా 2020-21 సంవత్సరానికి 330 స్కీములకు గాను 228 గ్రౌండ్ చేయడం జరిగిందని ప్రతి యూనిట్కి 80 శాతం సబ్సిడీపై రుణాలు అందించడం జరిగిందని మిగిలిన యూనిట్లను త్వరగా గ్రౌండ్ చేసి దశలవారీగా వారికి కూడా రుణాలు అందించడం జరుగుతుందని గ్రౌండింగ్ అయిన యూనిట్లకు బ్యాంకర్ సమస్య లేకుండా మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి యూనిట్ సభ్యుల సమక్షంలో చర్చించి అర్హులైన ప్రతి యూనిట్కు రుణాలు అందిస్తున్నామని అలాగే నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులను మండలాల వారీగా గుర్తించి వారికి వైటిసి ద్వారా ప్రత్యేక శిక్షణలో ఇప్పించి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని గిరిజన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా కరెంటు మోటారు బోరు పూర్తిస్థాయి సబ్సిడీతో వేయించడం జరుగుతుందని అలాగే పోడు భూములకు పట్టాలు అందించడానికి ఫారెస్ట్ వారి సమస్య లేకుండా అర్హులైన ప్రతి గిరిజన రైతులకు పట్టాలు అందిస్తున్నామని గిరిజనులకు మత్స్య సొసైటీలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా వారికి చేపలు పట్టుకోవడానికి వాటికి సంబంధించిన సామాన్లు మరియు మార్కెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందించడానికి ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం ట్రై కార్ ద్వారా ఎం ఎస్ ఎం ఈ 9 పథకాలకు కోటి 29 లక్షల రూపాయలు సబ్సిడీతో దానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు మంత్రులు అందించారు. ఐటీడీఏ పాలకవర్గ సమావేశం కార్యక్రమానికి ముఖ్యంగా గిరిజన సంక్షేమం మరియు గిరిజన అభివృద్ధి గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశమునకు పిలువగానే విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులకు జడ్పీ చైర్ పర్సన్ లకు ఎమ్మెల్సీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులకు ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్లకు జిల్లా అధికారులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.



## క్యాన్సర్‌తో బాధపడుతున్న బాధితుడికి విజ్ఞన్న యువసేన చేయూత

- 50 కిలోల బియ్యం వితరణ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణానికి చెందిన అడిచర్ల మల్లేష్ గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతుండగా తెలుసుకున్న యువకులు విజయరమణారావు యువసేన వ్యవస్థపాక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డికి సమాచారం అందించారు దీంతో క్యాన్సర్ తో ఆడిచర్ల మల్లేష్ కి అల్లం వినోద్ రెడ్డి 50 కిలోల బియ్యం వితరణ చేయగా నాయకులు వారి కుటుంబానికి ఆదివారం అందించారు ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా విజయరమణరావు యువసేన అండగా ఉంటుందని పేర్కొన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు పై అభిమానం తో సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాకీర్ కరుణాకర్ రాము మెహరాజ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే. రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ జిల్లా సంగెం/ఫిబ్రవరి 18:** గీసుగొండ మండలం లోని ఆదివారం కొమ్మాల సూర్య తండ ఎంపీటీసీ వాంకుడోత్ మనీ–గోపాల్ కుమారుడు ఇదే గ్రామానికి చెందిన అజ్మీర. శారద –సమ్మయ్య కుమార్తె చి,, రాజేష్ కళ్యాణి వివాహ మహోత్సవానికి పరకాల ఎమ్మెల్యే. రేవూరి హాజరై కొత్త వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులనకు కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి కానుకను అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందజేషి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి ,సాయిలి. ప్రభాకర్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కొమ్ము శ్రీకాంత్, కుసం రమేష్, ఆకుల రుద్ర ప్రసాద్, మాదాసి రాంబాబు, కందికొండ రాజకుమార్, ఎంపీటీసీ దౌడ్. భరత్, జావిద్ రమేష్ నాయక్, ఎండీ జావిద్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి సహాయం



**కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి18(అక్షరం న్యూస్):** మండలంలోని దుద్దెనపల్లి గ్రామానికి కేశవేణి రాయమల్లు(89) అనారోగ్యంతో ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం మణికంఠ మాడ్రన్ రైస్ మిల్ ఉడిగే విజయ రాజశేఖర్ 25కిలోల బియ్యం సహాయం అందజేశారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేసరు సంపత్,నీల కృష్ణ, అప్పాల మల్లేష్,కుందేళ్ళ సమ్మయ్య,పర్షవేణి విజయ్, శ్రీనివాస్,పొన్నం వెంకటయ్య,కేశవేణి బాలయ్య పాల్గొన్నారు.

## కులగణన చారిత్రాత్మక నిర్ణయం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు మహేందర్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):** కులగణన అనేది చారిత్రాత్మక నిర్ణయం అని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు మహేందర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మీడియాతో మాట్లాడుతూ శాసనసభలో బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన కులగణన తీర్మానానికి ఏకగ్రీవ తీర్మాణం ఆమోదం చెందడం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భీమదేవరపల్లి మండల ప్రజల తరుపున స్వాగతిస్తున్నాయన్నారు. శాసనసభలో బిసి బిల్లు ప్రవేశపెట్టి ఆమోదానికి కృషి చేసిన ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా కులగణన చేపట్టడం శుభపరినామమన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 18/అక్షరం న్యూస్:** మండలంలోని అమీనాపురం,కల్వల గ్రామాలలో ఆదివారం నాడు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సీసీ రోడ్ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. ఎన్నికల హామీలు ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా రెండు గ్యారెంటీలు అమలు చేశామని మరో రెండు గ్యారెంటీ అమలుకు ప్రభుత్వం స్వీకారం చుట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి,ఎంపీటీసీ లక్ష్మీ,దామర కొండ ప్రవీణ్,కదిరె సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మి పుల్లయ్య చేసిన పోరాటం మరువలేనిది





**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని సీపీఐ జాతీయ నాయకులు చడా వెంకట్ రెడ్డి తో కలసి ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 18 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని సీపీఐ జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన పోరాటం చేసి పీడిత ప్రజలకు అండగా నిలిచిన వేములవాడ పట్టణానికి చెందిన మహా నాయకుడు గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు ఆయన ఆలోచన విధానం పోరాటపటిమా ఈ స్థూపాన్ని చూసినప్పుడు ఒక స్ఫూర్తిగా ఉంటూ వారి అడుగుజాడల్లో నడవడానికి, ఒక చిహ్నంగా ఉంటుందన్నారు. గుమ్మి పుల్లయ్య పేద ప్రజల హక్కుల కోసం,అణగారిన వర్గాల కోసం పోరాటం చేస్తే వారి కుమారులు సామాజిక దృక్పథంతో,కరోనా సమయంలో వారు చేసిన సేవలను కొనియాడారు.

ఆనాడు ఇక్కడి ప్రాంతంలో అణిచివేయబడుతున్న పేద ప్రజల కోసం,వారి హక్కుల కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు..గుమ్మి పుల్లయ్య ఆలోచనలు ముందుకు తీసుకెళ్తు పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తానని తెలిపారు.

# ఏజెన్సీ వాసుల సమస్యలను పరిష్కారం చేయాలి

**- తుడుందెబ్బ డిమాండ్**



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 18(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి మండలాల లో అభివృద్ధి కి ఆమడ దూరం లో నెట్టివేయబడిన ఉమ్మడి కొత్తగూడ మండలం లోని ఆదివాసీ గిర్జన గూడేలు అనేక సమస్యల వలయం లో కొట్టుమిట్టాడుతూ వర్షాధారిత పంటల పై ఆధార పడి చాలి చాలని ఆర్థిక స్థోమతతో కాలం వెళ్ళదీస్తున్న ఆదివాసీ ఆదివాసీ, ఆదివాసేతర జనజీవనం అనేక పర్యాయాలు ములుగు ఎమ్మెల్యే గా కొనసాగిన సీతక్క మంత్రి హోదాలో కొత్తగూడ, గంగారం మండలాల పర్యటనకు వస్తున్న సందర్బంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ, ప్రజా సమస్య ల పరిష్కారం చేయాలనీ ఈ రోజు కొత్తగూడ మండల%శీ% లోని వేలుబెల్లి గ్రామం లో తుడుందెబ్బ ముఖ్య కార్యకర్తల సమావేశ%శీ% ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి మంకిడి సతీష్ అధ్యక్ష్యతన ఏర్పాటు చేయగా రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి. పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడ మండలం లో ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలకు సొంతభవనాలు లేక ప్రజలకు అధికార యంత్రాంగం సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం తో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, విద్యాలయాలు కూడ సరైన వసతులు లేక విద్యార్థిని విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకో లేక పోతున్నారని,పాఠశాల లను సుందరికరుణ చేసి మౌలిక వసతులు కల్పించాలని ఉమ్మడి మండలం లో పిహెచ్ సి లు హెల్త్ సెంటర్ లు ప్రజలకు వైద్య సదుపాయం అందించడం లో ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని వివిధ ప్రాంతాల్లో ఉండబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన సిబ్బంది లేక ఉన్న సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాకుండా ఉంటున్నారని యంసిహెచ్ సిబ్బంది నామ మాత్రపు విధులను నిర్వర్తిస్తూ చేతులు దులుపుకుంటున్నారని వీటి పైన ద్రుష్టి సారించి ఆసుపత్రుల ను అప్‌గ్రేడ్ చేసి 100 పడకల ఆసుపత్రి లి గా చేసి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యం గా మండల కేంద్రం లోని పశువుల వైద్యశాల భవనం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోకుండా సిద్ధిలావస్థలో ఉండబడి ఆ వైద్య శాలలో పని చేసే సిబ్బంది భయానక వాతావరణం లో పని చేయాల్సిన పరిస్థితి దాపురించిందని గ్రంధాలయం కు సైతం సరైన ప్రాంతం లో భవనం లేకపోవడం తో పాఠకులు, కాంపిటేటివ్ అభ్యర్థులు పఠనం చేసే పరిస్థితి లేదని ఇక ఇక్కడ గత ఐదు సంవత్సరాల క్రితమే మంజూరి అయినా మహాత్మా జ్యోతి రావు పూలే తెలంగాణ రెసిడెన్సీయల్ బాలికల పాఠశాల (యంజె బిఆర్ఎస్ )(గల్స్)ఇక్కడి నుండి తర్లించబడి ములుగు జిల్లాలోని ఆరెపల్లి లో కొనసాగుతుందని అట్టి పాఠశాలను వెంటనే కొత్తగూడ లో కొనసాగించాలని ఉమ్మడి కొత్తగూడ మండలం లో తాగు, సాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులను ఎదురుకొంటున్న రైతులు, ప్రజల అవసరం మేరకు పుట్టల భూపతి గ్రామ పరిసర ప్రాంతం లోని ఉండ బడిన పంది పంపుల వాగు పై రిజర్వాయర్ నిర్మాణం చేసి రెండు మండలాల ప్రజల దాహర్తి ని తీర్చడం తో పాటు సుమారు మూడు వేయిల ఎకరాల వ్యవసాయ భూములకు నీరంద చేయాలని రోడ్ సదుపాయాలు లేని గ్రామాలు అనేకం ఉన్నాయాని వాటికి లింక్ రోడ్ల తో పాటు అంతర్గత రోడ్లను మంజూరి చేయించాలని గంగారం మండలం మడగూడ లో సహజ వనరైన సున్నం లభిస్తుందని ఈ గ్రామంలో సున్నం సేకర్ణ చేసే కుటుంబాలు అధికంగా ఉన్నాయని ఇక్కడ సున్నం ఉత్పత్తి కర్మాగారం ఏరపాటు చేస్తే సుమారు 2500కుటుంబాలకు ఉపాధి ఉంటుందని కర్మాగారా ఏర్పాటు కు చొర్వ చూపాలని వేదురు బొంగు సైతం గంగారం మండలం లో అధికంగా లభిస్తుందని ఇందుకోసం కూడ బొంగు సేకర్ణ ను చేపట్టాలని అదే విధంగా పారెస్ట్ అధికారులు గత ప్రభుత్వ హయాంలో ఆదివాసీ గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమణ చేసిన పూర్తిగా భూములు కోల్పోయిన రైతులకు తిరిగి ఇప్పించి వారికి రైతు భరోసా తో పాటు వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని కిష్టపురం లోని కుంటుబడిన మరమ్మగ్గాలా సెంటరును పునరుద్దరించి ఆయా గ్రామంలో ని ప్రజలకు జీవన భృతి కల్పించాలని ఉమ్మడి మండలం ను దత్తత తీసుకొని అన్ని రకాల మౌలిక సదుపాయలను కల్పించి అన్ని విధాలుగా అభవృద్ధి చేసే దిశగా మోడల్ గ్రామాలుగా తీర్చి దిద్దాలని ఈ సమస్యలు పరిష్కారం కోసం మంత్రి సీతక్క చొర్వ చూపి ఈ ఉమ్మడి మండల ప్రజలు రాజకీయంగా అందరించిన ఇక్కడి ప్రజల ఋణం తీర్చుకోవాలని ఆదివాసీ ప్రజల తరుపున తుడుందెబ్బ డిమాండ్ చేస్తుందని పిలుపునిచ్చారు, కార్యక్రమం లో సిద్దబోయిన లక్ష్మీనారాయణ, జీవన్, దారం వీరాస్వామి, మంకిడి లక్ష్మీ పతి, ధనుసరి వెంకటేష్, ధనుసరి శరత్, ధనుసరి సారయ్య, రామయ్య, దుగ్గరాపు నాగేశ్వర్ రావు. లు పాల్గొన్నారు

# మేడారం జాతర స్పెషల్ బస్సులను ప్రారంభం

**- హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ గ్రౌండ్స్ లో మేడారం జాతరకు వెళ్ళే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సులకు ప్రత్యేక పూజలు చేసి గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం మేడారం జాతరకు వెళ్ళే భక్తుల రవాణా అవసరాల కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ మన పెద్దపల్లి నుండి 200 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం మేడారం జాతరకు కూడా వర్తిస్తుందని అలాగే మా ఆడపడుచులందరూ ఉచితంగా మేడారం జాతరకు వెళ్లి ఆ సమ్మక్క సారలమ్మ దీవెనలను స్వీకరించాలని దీనికి అనుగుణంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని విశాలవంతమైన పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్స్ లో అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యత వహించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం, సంబంధిత అధికారులు మరియు నూగిల్ల మల్లయ్య, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, బూతగడ్డ సంపత్, సందనవెని రాజేందర్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, జగదీష్, బండారి సునీల్, సమ్మి రెడ్డి, పోగుల శ్రీకాంత్, నదీమ్, గంగుల వెంకటేష్, కటికేనపల్లి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, మేడారం జాతర భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ నూతన కార్యవర్గం ఎంపిక







**- రాష్ట్ర అధ్యక్షులుగా కల్లోల శ్రీనివాస్ కార్యదర్శిగా కంది శ్రీనివాస్**

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. ఆదివారం గోదావరిఖనిలో జరుగుతున్న 4వ త్రై వార్షిక మహాసభల్లో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా కల్లోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తూర్పు రాంరెడ్డి, కార్యదర్శిగా రామగుండం ఫర్టిలైజర్స్ కర్మగారానికి చెందిన కంది శ్రీనివాస్ ను నియమించారు. మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. కాగా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఫ్యాక్టరీలో గత 15 సంవత్సరాలుగా బిఎంఎస్ ను పటిష్ట పరుస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఆయనకు రాష్ట్ర కమిటీ లో చోటు లభించింది.

# మేడారం బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**- సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ కుంభమేళా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు . అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పనులు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు రమేష్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి మహంకాళి స్వామి బొంతల రాజేష్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే









**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 18/అక్షరం న్యూస్:** గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను ఆదివారం రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. తధానంతరం సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పర్యవేక్షించారు. తెలంగాణ కుంభమేళా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం టీఎస్ ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను డిపో మేనేజర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు.అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారుల తో కలిసి పర్యవేక్షించారు.జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నూతన బస్సులకు రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించి,స్వయంగా వారే బస్సులను నడిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు,పోలీస్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

**- ఆరువేలు సరిపోవడం లేదంటే ప్రభుత్వం అవి కూడా రెగ్యులర్ గా ఇస్తలేదు**
**- ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నాగ దక్షిణామూర్తి**



**కొడకండ్ల,ఫిబ్రవరి18(అక్షరం న్యూస్ ):** ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రతీ ధూపదీప నైవేద్య అర్చకుడు హాజరై జయప్రదం చేయాలని ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నాగదక్షి ణామూర్తి కోరారు.మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రవేశపెట్టిన ధూపదీప నైవేద్య పథకం ప్రస్తుతం రాష్ట్రంలో 6500 ల దేవాలయాలకు అమలు అవుతుందన్నారు.14 ఏండ్ల క్రితం ఒక వేయి ద్రవ్యాలకు,15 వందల రూపాయలు అర్చకునికి గౌరవ వేతనం ఇచ్చే వారు.గత ప్రభుత్వం దఫ దఫాలుగా పెంచి ప్రస్తుతం 4 వేల రూపాయలు ద్రవ్యాలకు,6 వేలు అర్చకునికి గౌరవ వేతనం అందిస్తుంది.జీవన వ్యయం పెరగడం,ప్రభుత్వం ఇచ్చే 6 వేలే సరిపోవడం లేదంటే అవికూడా రెగ్యులర్ గా ఇవ్వకపోవడంతో అర్చకుని కుటుంబ పోషణకు, దేవునికి ధూపదీప నైవేద్యాలు సమర్పించడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఏడు నెలల క్రితం నూతనంగా నియామకమైన అర్చకులకు ఈనాటికీ ఒక్క రూపాయి కూడా గౌరవ వేతనం రాలేదని,అందువల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రతలు ప్రధాన ఎజెండాగా శాంతియుతంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలకు వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి హాజరయ్యే అర్చక సంఘం నాయకులు గానీ అర్చకులు గానీ ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు,రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా పూర్తి సమన్వయంతో శాంతియుతంగా పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం న్యూస్:** 19వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.



## ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డిని సత్కరించిన బాబర్, రామ్ నారాయణ



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డి 94వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా సత్కరించారు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఐఎన్టీయూసీ శ్రేణులు ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు రామగుండం ఎన్టిపిసి నుంచి ఐఎన్టియుసి జాతీయ ముఖ్య ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా, కార్మిక సంఘ నాయకులు రామ్ నారాయణ సింగరేణి నుంచి జనప్రసాద్ అక్బర్ అలీ తదితరులు సంజీవరెడ్డిని సన్మానించారు

## నేడు కూసుమంచిలో సంత్ సేవా లాల్ జయంతి వేడుకలు..

**- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్):** ఖమ్మం: తెలంగాణ వ్యాప్తంగా నియోజక వర్గస్థాయిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించ నున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ ఈ నెల 19న సోమవారం కూసుమంచి లో జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కూసుమంచి లోని బంజారా భవన్ ఖాళీ స్థలంలో జరిగే ఈ వేడుకకు పాలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## రఘునాథపల్లి బస్ స్టేషన్‌లో మేడారం పాయింట్ ఏర్పాటు చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 18:** మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం రఘునాథపల్లి బస్టాండ్ లోపాయింట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో మేడారం వెళ్లే భక్తుల కోసం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం లో జనగామ డిపోకు చెందిన బస్సులను ఇక్కడే నిలిపి మేడారం తరలించేవారు అని గుర్తు చేశారు. గత మేడారం పండుగకు 60బస్సులో పంపినట్లు ఆయన తెలిపారు, రఘునాథపల్లి మండలం చాలా పెద్ద మండలం అని ఈ మండలం కింద 36 గ్రామ పంచాయతీలు ఉంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని మేడారం వెళ్లేందుకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ప్రయాణికులకు తన సొంత ఖర్చులతో తాగునీటి సదుపాయము, నిల్వ నీడలు ఏర్పాటు చేస్తామని శివకుమార్ హామీ ఇచ్చాడు. అనంతరం పలువురి నాయకులతో కలిసి జనగామ డిపో మేనేజర్ జోష్నాకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదరాములు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దుబ్బాక నాగేష్, నాయకులు పోరెడ్డి రాఘవరెడ్డి, శాతవాసి రాములు, పల్లపు మురళి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కులగణన చిరకాల కోరిక...

- అట్టడుగు, అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటునిస్తుంది.
- బీసీల కులగణన చేపడుతున్న ప్రభుత్వానికి ధన్యవాదములు.
- అసెంబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 18 (అక్షరం న్యూస్):** సమాజంలో వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన అభినందనీయమని ఆదివారం అసెంబ్లీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దమాషాలో రిజర్వేషన్లు పెంచడానికి వెనుకబడిన తరగతుల సమకాలిన అంశాల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని, దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కలిసి బీసీల అభ్యున్నతికై ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారని, బీసీ సమాజంలో కాంగ్రెస్ పార్టీకి మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు బిసి కుల గణనను పట్టించుకోలేదని, కుల గణన చేయడం వలన వెనుకబడిన, ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురికాబడిన, అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, వనపర్తి శంకర్ ఉన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాకు బస్సుల కొరత

**ఆర్టీసీకి సహకరించాలి: డిపో మేనేజర్ మంజుల**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి18/అక్షరం న్యూస్:** మండల పరిధిలో రాష్ట్ర మహా కుంభమేళా మేడారం జాతర సంధర్భంగా జోగులాంబ గద్వాల డిపో నుండి 39బస్సులు, 176మంది ఉద్యోగులు జాతర స్పెషల్ డ్యూటీ పై వెళుతున్న కారణంగా ప్రయాణికులు అర్థం చేసుకొని సహకరించాలని డిపో మేనేజర్ మంజుల కోరారు. ఈనెల 18 నుండి 25 వరకు వారం రోజులపాటు డిపో పరిధిలో కేవలం 40బస్సులు మాత్రమే నడుస్తాయన్నారు. బస్సులు సిబ్బంది కొరతవల్ల కలిగే అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

# అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలు...






- అధికారుల చర్యలేవి...?
- అసైన్డ్ భూములకు డోర్ నెంబర్లు ఎలా వచ్చాయి...?
- అక్రమ నిర్మాణాల వెనక ఎవరి హస్తం...?

**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 18/అక్షరం న్యూస్:** అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలకు కేసముద్రం మండల కేంద్రం అడ్డాగా మారింది.గ్రామపంచాయతీ అధికారుల కనుసన్నలోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు జోరుగానే వినిపిస్తున్నాయి.అధికారుల అండదండలతో కొందరు వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఫ్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు అట్టి స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు.పేదలకు పంచిపెట్టే అసైన్డ్ భూముల్లో అక్రమార్కులు చొరపడ్డారు..?ఉండటానికి ఇల్లు లేక జీవనమే ఆగమ్య గోచరంగా మారిన కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే ఆగింత ఆస్తిలోనే దూష్మాన్ ఖానులు మోపయ్యారు.అన్నమో రామచంద్ర అంటూ ఏండ్ల తరబడి వేడుకుంటే ప్రభుత్వం పేదల పక్షాన దయ తలచిన భూములపై బకాసురులు బక్షిస్తున్నారు.ఈ తతంగమంతా అధికారులదో నాయకులదో కాదు అందరిదీ పాలేనట. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. పేదలకు ప్రభుత్వం పంచి ఇచ్చిన అసైన్డ్ భూములలో గ్రామపంచాయతీ అధికారులు,రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.సర్వేనెంబర్ 262,256 లలో ఉన్న అసైన్డ్ భూమి ఇప్పుడు కంటికి కానరాకుండా అవుతుంది.అసైన్డ్ భూమి అన్యాక్రాంతమవుతుందని ఎన్ని పత్రికలలో కథనాలు వచ్చిన గ్రామ పంచాయతీ అధికారులు,రెవెన్యూ,జిల్లా ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్టు వదిలేస్తున్నారు.అసైన్డ్ భూముల కొనుగోలు అమ్మకాలు చట్టవిరుద్ధం అని తెలిసిన గ్రామపంచాయతీ అధికారుల చేతులు తడుపుతూ ఆ భూములను లీగలై చేసుకుంటున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.అసైన్డ్ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారం పై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఇదేంటని నిలదీసే అధికారులే కరువయ్యారు.ఆర్అండ్బి రోడ్డును ఆనుకుని అనేక నిర్మాణాలు చేపడుతున్నారు.స్థానిక కేసముద్రం పోలీస్ స్టేషన్ నుంచి మొదలుపెడితే ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు వందలాది ఇండ్లు వెలుస్తున్నాయి.ఏ నిర్మాణం చేపట్టాలన్న గ్రామపంచాయతీ అధికారుల అనుమతి తప్పనిసరి కానీ గత పాలకులను,కార్యదర్శులను మ్యానేజ్ చేసి వందలాది డోర్ నెంబర్లను సృష్టించి ఏం చెక్క అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అసైన్డ్ భూములలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే నిర్ధాక్షిణంగా అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.నిబంధనల ప్రకారం పట్టా భూముల్లో ఇంటి నిర్మాణానికి అనుమతి సులువుగానే లభిస్తుంది.కానీ ప్రభుత్వ భూముల్లో ఇంటి నిర్మాణానికి అనుమతి లభించదు.అలాంటి సందర్భంలో గ్రామపంచాయతీల నుంచి ఇంటి నెంబర్లు తీసుకుని దాని ప్రకారం నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది.అయితే ప్రభుత్వ భూములకు డోర్ నెంబర్లు ఎలా వచ్చాయి అనేది ప్రశ్న ప్రభుత్వ భూములకు ఇంటి నెంబర్ ఇవ్వాలంటే గత పాలకులకు లక్షకు పైకే పైకం ముట్ట చెప్పినట్లు తెలుస్తుంది.నిబంధనల ప్రకారం ఖాళీ స్థలాలకు,అసైన్డ్ భూములకు డోర్ నెంబర్లు ఇవ్వకూడదు అలాంటిది వందలాది డోర్ నెంబర్లు ఎలా సృష్టించబడ్డాయనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది.దీంతో కోట్లాది విలువచేసే అసైన్డ్ భూములు రోజురోజుకు మాయమవుతున్నాయి.రానున్న కాలంలో అసైన్డ్ భూములే కనబడకుండా పోతాయని స్థానికులు చెబుతున్నారు.గత పాలకులు అధికార బలంతో అనుమతులు ఇచ్చారని ప్రజా సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు.అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి కూడా కారణం వారనే చెప్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని,అసైన్డ్ భూములలోని నిర్మాణాలపై శాఖపరమైన చర్యలకు అధికారులు ముందుకు కదలాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మరి ఆ దిశగా గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటారా.. అదే నిద్రమత్తును కొనసాగిస్తారా.. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే..

# ఇకనుండి అయినా ఐటీడీఏ సమావేశాలు సకాలంలో జరపండి



- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :అక్షరం న్యూస్:** ప్రతి మూడు నెలలకు జరగాల్సిన పాలక మండల సమావేశాన్ని ఏళ్లు తరబడి జరపడం లేదని ఇకనుంచి అయినా సమయానికి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏ పాలక మండల సమావేశాన్ని నిర్వహించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ లో నిర్వహించిన పాలకమండలి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు ఐటిడిఏ పరిధిలోని అనేక ఏజెన్సీ మండలాల్లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు పోడు భూములకు పట్టాలిచ్చి నప్పటికీ సాగు చేసుకునేందుకు బోరు బావులు వేసుకోవడానికి అటవీ శాఖ అనుమతులు రావడంలేదని దీనిపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలని కోరారు. అటవీ అనుమతులు మూలంగా అనేక అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని ప్రతి దానికి రూల్స్ అనకుండా సమన్వయముతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కొంత వెసులుబాటు అవసరమని ఆ దిశగా చొరవ చూపాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎన్ ఎ సి సెంటర్ ఏర్పాటు కోసం కసరస్తు చేస్తున్న తరుణంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సెంటర్ ఏర్పాటుకు చరవచూపటం అభినందనీయమని అన్నారు.

# పసందైన విందు..



- వేడుకగా మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక...
- భారీగా తరలొచ్చి లోహిత్ రెడ్డి- భవాని దంపతులను దీవించిన ప్రజానీకం..
- అతిథులను ఆకట్టుకున్న 'పీఎస్ఆర్ ప్యాలెస్' సెట్టింగ్...
- హాజరైన మంత్రులు భట్టి, కోమటి రెడ్డి, తుమ్మల, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు..

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్) కల్లూరు :** ఐదెకరాల్లో 'పీఎస్ఆర్ ప్యాలెస్' సెట్టింగ్.... ఇరవై ఐదు ఎకరాల్లో నోరూరించే వెజ్, నాన్ వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు..... మరో నలభై ఎకరాల్లో వాహనాల పార్కింగ్.... మొత్తంగా 70 ఎకరాల్లో జరిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలొచ్చి లోహిత్ రెడ్డి భవాని దంపతులను దీవించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - మాధురి దంపతులు ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి- శ్రీలక్ష్మి దంపతులు వేడుకకు విచ్చేసిన వారినిఅతిథి మర్యాదలతో ఆహ్వానించారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ వ్యాపార, వాణిజ్య రంగ ప్రముఖులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను దీవించారు.

**ఆకట్టుకున్న 'పీఎస్ఆర్ ప్యాలెస్ ' సెట్టింగ్...**

వధూవరులు ఆసీనులయ్యే వేదికను ఐదు ఎకరాల్లో సువిశాలంగా మలిచారు. పీఎస్ఆర్ ప్యాలెస్ పేరుతో రాజభవనం ఆకృతిలో భారీ సెట్టింగ్ వేశారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా, ఆధ్యాత్మిక గోపుర నమూనాలో తీర్చిదిద్దిన ఈ భారీ సెట్టింగ్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ భవనానికి ఇరువైపులా కొండల మీది నుంచి జలపాతం జాలువారేలా, సహజసిద్ధంగా ఉండేలా మలచడం విశేషం. వీటితో పాటు.. ప్రత్యేక స్టాళ్లు, పచ్చని పూదోటలు, ఫౌంటెన్లు ఇలా అనేకం.. ఈ విశాల ప్రాంగణంలో ఆహ్లాదాన్ని పంచాయి.

**ఆహా ఏమిరుచి...**

వేడుకకు విచ్చేసిన అతిథులకు మొత్తంగా 12 స్టాళ్లను ఏర్పాటు చేసి విందు భోజనం పెట్టారు. పది స్టాల్లు నాన్ వెజ్, ఒక స్టాల్ వెజ్, మరో స్టాల్ వీఐపీ ల కోసం ఏర్పాటు చేశారు. చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, రొయ్యల వేపుడు, తందూరి చికెన్, మటన్ కర్రీ, గోంగూర బోటీ, యాట తలకాయ కూర.. రుమాలీ రోటీ.. ఇలా పలు రకాల నోరూరించే వంటకాలు విచ్చేసిన వారికి వడ్డించారు. భోజనం తర్వాత నాలుగు రకాల ఐస్ క్రీములు, సీతాఫల్ జ్యూస్, డబుల్ కా మీఠా, స్వీట్ ఖిల్లీ ఏర్పాటు చేసి అందరికీ పసందైన భోజనాన్ని అందించారు.



**ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లు...**

వేడుకగా వేలాదిగా ప్రజానీకం తరలివస్తారని ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్లుగా ఏర్పాట్లును చేశారు. పార్కింగు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లును చేశారు. ఏసీపీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లును పర్యవేక్షించారు. ప్రథమ చికిత్స కేంద్రం, ఫైర్ సర్వీస్ ఇలా భద్రత పరమైన అన్ని జాగ్రత్తలను తీసుకోని వేడుకలను సజావుగా నిర్వహించారు.





## డబ్బులు పరుసు ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న వాటిని అందించిన సత్తుపల్లి డిపో కండక్టర్ నిజాయితీ



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి నుండి బస్ లో ప్రయాణిస్తూ కల్లూరులో దిగిన అనంతరం తన మనీ పర్స్ పోయిందని తెలుసుకున్న పువ్వాళ్ళ రంగారావు వైరాలోని తన మిత్రుడు రిటైర్డ్ టీచర్ చల్లా కృష్ణారావుకు తెలియజేశారు. నిజాయితీ పరుడైన కండక్టర్ లక్ష్మణ్ సింగ్ పర్సులో ఉన్న ID Card లోని ఫోన్ నెంబర్ చూసి తానే స్వయంగా రంగారావు కి ఫోన్ చేశారు. వైరా బస్ స్టాండ్ లో భద్రంగా రంగారావు మిత్రుడైన చల్లా కృష్ణారావుకు అందజేశారు.. ఆ పర్సులో ఎంతో ముఖ్యమైన కార్డులు , నగదు ఉన్నాయి. నిజాయితీ పరుడైన సత్తుపల్లి టీఎస్ ఆర్ టిసి సత్తుపల్లి డిపో బస్ కండక్టర్ లక్ష్మణ్ సింగ్ ను పలువురు అభినందించారు.

## హాఖీకా కార్యక్రమంలో పాల్గొన్న అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి18/అక్షరం న్యూస్:**దమండల పరిధిలోఆదివారం జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం వేణి సోంపురం గ్రామం లో ఆఫీసాబు కుమారుడు హాఖీకా కార్యక్రమంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తోత్తినోని దొడ్డి ఎంపీటీసీ ఉమేష్ గౌడ,నౌరోజి క్యాంప్ మాజీ సర్పంచ్ భద్రయ్య, వేణి సోంపురం మాజీ సర్పంచ్ నర్సోజి, బింగిదొడ్డి నాగేష్,బజారి, చిన్న తాండ్రపాడు మల్లేష్, రాముడన్న సైన్యం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎన్క్వాస్ షీల్డ్ ను కైవసం చేసుకున్న ప్రాంతీయ ఆసుపత్రి టీం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 18 (అక్షరం న్యూస్):** రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కి ఎక్వా స్ షీల్డ్ అందజేశారు. ఫార్మసీ, ఓపీడీ, అడ్మిన్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, ఆక్సిలరీ సర్వీసెస్, ఐపీడీ, ఓటీ, ల్యాబ్, మెటర్నిటీ వార్డ్ లలో అందిస్తున్న సేవలకు గానూ ఎన్ క్వాస్ సర్టిఫికేషన్, లేబర్ రూమ్ మెరుగైన నిర్వహణకు గానూ లక్ష్య ప్రోగ్రామ్ లో భాగంగా సర్టిఫికేషన్ ను, అలాగే పిడియాట్రిక్ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గానూ ముస్కాన్ సర్టిఫికేషన్ ను వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి కైవసం చేసుకుంది. అవార్డు మీ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ఆర్.మహేష్ రావు, ఇన్చార్జ్ డిఎంహెచ్వో రజిత , ఆఫీసు సూపరిండెంట్ నాగరాజు, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ విద్యాసాగర్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్కనూర్ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 18(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల భరత్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల నరేందర్, ఉపాధ్యక్షులుగా మాడుగుల అనిల్ కుమార్, అజిత్ కుమార్, కోశాధికారిగా మాడుగుల వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కమిటీ సభ్యులుగా మాడుగుల రమేష్, మాడుగుల దిలీప్, మాడుగుల బాబు, మాడుగుల స్వామి, బొల్లంపల్లి నరేష్, మాడుగుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం తో ముందుకు వెళతామని అన్నారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని హక్కులతో యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు.

అనంతరం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాడుగుల పోచయ్య, మాడుగుల అశోక్, రుద్రాక్ష కుమార్, మాడుగుల రవిచంద్ర, మాడుగుల మణి చంద్ర, దాట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువలో కొట్టుకొచ్చిన మృతదేహం..



**మహబూబాబాద్/కేసముద్రం /ఫిబ్రవరి 18/ అక్షరం న్యూస్:** మండలంలోని తౌర్యతండ గ్రామపంచాయతీ శివారులోని మూల స్తంభం వద్ద ఉన్న ఎస్సారెస్పీ కాలువలో ఆదివారం నాడు ఓ చిన్నారి మృతదేహం కొట్టుకొచ్చింది. ఇది గుర్తించిన స్థానికులు మృతదేహాన్ని బయటకు తీసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు కాలువలో పడిందా లేక ఎవరైనా హత్య చేసి కాలువలో పడేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు...

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 22 వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్..

**- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 18 (అక్షరం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ముందు వేములవాడ బీఆర్ఎస్ పార్టీ కి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. వేములవాడ మున్సిపల్ 22 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆయన ఆహ్వానించారు.

## పగిడిద్దరాజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వర్యులు సీతక్క



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 18(అక్షరం న్యూస్):** ఈ రోజు మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజక వర్గం లోని గంగారం మండలం పునుగొండ్ల గ్రామములో పగిడిద్దరాజు దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు అనంతరం జాతరకు పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి గారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ అంకిత్ ఐఎఎస్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్,పూజారులుతో పాటు స్థానిక ఎంపీపీ సుర్ణపాక సరోజన జగ్గారావు బానోత్ విజయ్ రూప్ సింగ్ వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ పుల్సం పుష్పలత శ్రీ నివాస్ సర్పంచ్ లు మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మేడిగడ్డ పనులను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి

**- మాజీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్**



**కరీంనగర్ తిమ్మాపూర్ ఫిబ్రవరి 18 (అక్షరం న్యూస్):**
మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీ వి రామకృష్ణారావు నివాసంలో మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ పార్లమెంటు స్థాయి విలేకరుల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ...రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. అదేవిదంగా నీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని రైతులు ఆందోలన చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు కాకతీయ కెనాల్ నుండి నీటిని విడుదల చేసామని,వరద కాలువ ద్వారా మిడ్ మనేర్, ఎల్ ఎమ్ డి ద్వారా ప్రతీ ఎకరాకు నీరు అందించామని అన్నారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి ఆయన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూగర్భ జలాలను పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా మేడి గడ్డ ప్రాజెక్టు ను వర్షాకాలం వరకు దాన్ని పునరుద్ధరించాలని సూచించారు. విచారణ చేయండి కానీ, దాన్ని ఎలా రీ డిజైన్ చేయాలో ఆలోచించాలని కోరారు.

మేడిగడ్డ ప్రాజెక్ట్ ను కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తూ ఇంకా నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని,రైతుల కోసం ప్రభుత్వాలు అందించే కరెంట్, సాగునీరు మీద ఆర్థిక లెక్కలు వేసుకోవద్దని,ప్రభుత్వంలో ఎవరు ఉన్న కూడా ప్రజల ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ఉంటుందని,తప్పు చేసిన వారికి శిక్షలు పడాల్సిందే కానీ తప్పులు జరిగాయని రైతులతో చెలగాటం అడకుడదని అన్నారు. భారతదేశం వ్యవసాయ దేశం కనుక నీటిని అందించే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. మేడి గడ్డ ప్రాజెక్టు ను కాపాడే బాధ్యత ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని, రైతులకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. వర్షాకాలం వరకు మేడి గడ్డ బ్యారేజిని నిర్మించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్,నియోజకవర్గాల బీ ఆర్ ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేడే అభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం...






**- బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలు విగ్రహ ప్రతిష్టలు ...**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10 11 వార్డులకు చెందిన సోమవారంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు 15వ తారీకు నుండి ప్రారంభమయ్యాయి. సోమవారం అభయాంజనేయ స్వామి నాభిశిల ముత్యాలమ్మ తదితర దేవత విగ్రహాల ప్రతిష్ట జరగనుంది. వారం నుంచి గ్రామంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రతి ఇంటిపై అభయాంజనేయ స్వామి జండాలను ఆవిష్కరించారు ప్రధాన రహదారి సహా
అంతర్గత రహదారులను విద్యుత్ దీపాలతో అలంకరించారు ధ్వజస్తంభ ఊరేగింపును నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం వివరాలను ఇంగువ ఆంజనేయ శర్మ వివరిస్తూ హోమాలు
చక్ర బంధం వంటి పూజా కార్యక్రమాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించామని తెలిపారు. ఆదివారంనాడు కృష్ణా గోదావరి గంగా తుంగభద్ర రామేశ్వరం నదుల నుండి నీరు తీసుకుని శ్రీ అభయాంజనేయ స్వామి బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలకు ఒంటె అన్ని నదుల నుండి నీరు తీసుకుని వచ్చి అభిషేకాలు నిర్వహించామని తెలిపారు. అన్ని నదుల నుండి మట్టి సముద్రం నుండి నీరు ఇసుకను ఏనుగు పాదం మట్టి గుర్రాల పాదం నుంచి మట్టి తీసుకుని వచ్చి అభిషేకాలు నిర్వహించామని తెలియజేశారు. అనంతరం 1000 లీటర్ల పాలతోవిగ్రహాలకు అభిషేకాలు నిర్వహించామని సాయంత్రం పూలతో అభిషేకాలు నిర్వహించామని తెలిపారు. సోమవారం ఉదయం ప్రాతఃకాల పూజలతో 10 గంటల నుండి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ప్రారంభమవుతాయని ఆంజనేయ శర్మ తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విగ్రహాలు ప్రతిష్ట రోజున 20వేల మందికి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.





# లారీ రెండు కార్లు ఢీకొని ఇద్దరికీ గాయాలు...





**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో లారీ రెండు కార్లు ఢీకొని కారులో ప్రయాణిస్తున్న టీఎస్ స్పెషల్ కమాండెంట్ డి.ఎస్.పి ఎం శ్రీనివాసరావు తో పాటు మరో వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఖమ్మం వైపు నుంచి వెళ్తున్న కారు తల్లాడ వైపు నుంచి వస్తున్న కారును ఢీ కొట్టింది అదే వేగంతో ముందు నుంచి వస్తున్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదంలో సత్తుపల్లి గంగారం స్పెషల్ బెటాలియన్ లో డీఎస్పీగా పని చేస్తున్న ఎం శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి . మరో కారులో



ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలవటంతో అంబులెన్స్ లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

ఈ ప్రమాదంలో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది సంఘటన స్థలానికి వైరా ఎస్సై చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. గాయపడ్డ వ్యక్తులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దీంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు ప్రమాద సంఘటనపై ఎస్సై కేసు నమోదు చేశారు.

# వైరా బోడేపూడి కళానిలయంలో వైద్య శిబిరం విజయవంతం

**-104 నెలలుగా వైద్య శిబిరం నిర్వహణ..**

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 18 (అక్షరంన్యూస్):** వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపుడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని 104వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపుడి కళానిలయం వైద్య శిబిరం ద్వారా గత 104 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. వైరా స్వాగత్ ఐ కేర్ వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు పెద్దప్రోలు మాధురి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం వాలంటీర్లు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, కోట ప్రేమ్ కుమార్, పుప్పాల నాగరాజు, పాసంగులపాటి చలపతిరావు, మాదినేని ఉదయ్, తాటి కృష్ణకుమారి, రేగళ్ళ రేణుక తదితరులు పాల్గొన్నారు.